




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 26 డిసెంబర్ 2023 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 65

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్


నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల పౌర్ణమి తె.5.02, మృగశిర రా 10.09, వర్జ్యం. లేదు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.23 వరకు తిరిగి రా.10.38 నుంచి 11.30 వరకు




# పేదలకు సేవ చేయడంలో క్రైస్తవులు ముందజ

## మోడీ అధికార నివాసంలో క్రిస్మస్ వేడుకలు

- చిన్న వయసులో క్రైస్తవులతో సత్సంబంధాలు ఉండేవన్న మోడీ
- ప్రతి ఒక్కరికి న్యాయం ఉండాలనేదే క్రీస్తు ఆశయమని వ్యాఖ్య

ప్రధాని నరేంద్ర మోడీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ, చిన్న వయసులో తనకు క్రైస్తవ మతస్థులతో మంచి సంబంధాలు ఉండేవని చెప్పారు. విద్య, వైద్య రంగంలో క్రైస్తవులు ఎన్నో సేవలు అందిస్తున్నారని ఆయన కితాబు ఇచ్చారు. పేదలకు సేవ చేయడంలో క్రైస్తవులు ముందు ఉంటారని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరికి న్యాయం ఉండాలనేదనే ఏసు క్రీస్తు ఆశయమని మోడీ అన్నారు. దయ, కరుణ, సేవ అనే ఆదర్శాలతో జీవించాడని ఆయన చెప్పారు. ఉన్నత విలువలు పాటిస్తూ వారసత్వ రక్షణపై మనం అందరం దృష్టి సారించాలని ప్రధాని సూచించారు. పరస్పర సహకారం, సమన్వయంతో అందరం ముందుకు సాగుదామని మోడీ పిలుపు ఇచ్చారు.

6లో



పూంచ్‌లో కొనసాగుతున్న

## ఉగ్ర వేట

6లో




- పరిస్థితిని స్వయంగా సమీక్షించిన ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే
- ఉగ్రవాద నిరోధక గ్రిడ్ పటిష్ఠతపై మేధోమథనం
- అమర సైనికులకు కన్నీటి వీడ్కోలు

# దేశంలో కోవిడ్ కల్లోలం

- 63 జేఎన్ 1 వేరియంట్ కేసులు
- తెలంగాణలో 54 కేసులు
- ప్రజలు భయాందోళనలకు గురికావద్దు
- 24 గంటల్లో 628 కొత్త కరోనా కేసులు వెలుగులోకి
- కేరళలో ఒక రోజులో అత్యధిక సంఖ్యలో 128 యాక్టివ్ కేసులు నమోదు
- దేశంలో 4054 కరోనా యాక్టివ్ కేసులు
- కరోనా నిబంధనలు తప్పక పాటించాలని కేంద్రం కోరింది

6లో



కరోనా మహమ్మారి మరొక సారి దేశాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త వేరియంట్లు పుట్టుకువస్తుండడంతో కొవిడ్ భయాలు ఇంకా వీడడం లేదు. కొన్ని నెలలుగా దాదాపుగా తగ్గిపోయిన రోజు వారీ కేసులు ఇటీవలి కాలంలో భారీగా పెరుగుతుండడంతో మరొక సారి కొవిడ్ ముప్పు ముంచుకు వస్తుందేమోనని తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. కొత్త వేరియంట్ జేఎన్ 1 కారణంగానే దేశంలో ఈ కేసుల పెరుగుదలకు కారణం అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 4 వేలు దాటింది. గత 24 గంటల్లో 628 కొత్త కరోనా కేసులు వెలుగు చూశాయి.



ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పైళ్ల మల్లారెడ్డి (యూఎస్‌ఏ), సాత్విక్ రెడ్డి తదితరులు

# తెలంగాణ నుంచి సోనియా పోటీ?

6లో



- మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసే అవకాశం
- బీజేపీ నుంచి సినీ సెలబ్రిటీ?
- బీజేపీ కేడర్ సంసిద్ధతకై 28న అమిత్ షా హైదరాబాద్ రాక
- లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై పార్టీలు కసరత్తు


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# ఓటమితో కుంగిపోవద్దు



3లో

- ఓడిపోయినవారే అసెంబ్లీ ఇంచార్జులు
- లోక్ సభ ఎన్నికలకు సమాయత్తం కావాలి
- అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించుకోవాలి
- జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలి
- కర్ణాటక మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఏమాత్రం కుంగిపోవద్దని... ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇంఛార్జులని... తమ తమ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ కేడర్‌కు సూచించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించుకోవాలని, పార్టీని బలోపేతం చేయాలన్నారు. జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశం అనంతరం ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తనను చేవెళ్ల ఎంపీగా పోటీ చేయమని కేటీఆర్ చెప్పారని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశనం చేశారన్నారు.

## అంతా ఇంతే!




గెలిచిన సంబరంలో మనకు హేపీ న్యూయర్ కోసమేమో

# సుపరిపాలన బిజెపితోనే సాధ్యం



3లో

- ఎన్‌డిఏ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఎన్నో మార్పులు
- ప్రతి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేత
- రాబోయే రోజుల్లో దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం
- వాజ్‌పేయ్ సర్వశిక్షా అభియాన్ స్ఫూర్తితో.. మోదీ ప్రభుత్వం
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి

# ప్రజాసేవలో సీఎం జగన్

## పులివెందులలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్, కుటుంబ సభ్యులు



వైఎస్సార్ జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ దస్తగిరి కుమారుడు, కుమార్తెల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

2లో



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి సోమవారం పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



## జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కాలేరు

కడప, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్‌ను గెలిపించి మనం తప్పు చేశామని నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కడపలో నిర్వహించిన మాజీ మంత్రి వీరారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. అయినా నా గ్రాఫ్ బాగా లేదంటూ సీఎం జగన్ నన్ను కించపరిచారు. ఉదయగిరిలో నేను డబ్బు తీసుకుంటున్నానని జగన్ అన్నారు. ఉదయగిరిలో ఏముందని సంపాదించడానికి? పార్టీ బలోపేతం కోసం ఎంతో శ్రమించా. లేనిపోని అనుమానాలతో నా టికెట్‌నే అమ్మకానికి పెట్టారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారు. రాష్ట్రంలో ఎటుచూసినా అభివృద్ధి అనేదే లేదు. జగన్ చుట్టూ ఉండేవారు, సలహాదారులు ఎవరికివారు దోచుకునేవాళ్లే. బటన్లు నొక్కడమే పనిగా పెట్టుకొని రాష్ట్రాన్ని నాశనం చేస్తే ఎలా?. నాయకుడికి తీవ్రమైన ధనదాహం ఉండకూడదు. రుషికొండలో భవనాలను సరదాగా కట్టుకున్నట్లు ఉంది. వైఎస్‌కు ఉన్న గుణాలేవీ జగన్‌కు రాలేదు. ఏపీలో అక్రమ కేసులు, అన్యాయాలను ఇక భరించలేం. జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కాలేరు. జగన్ లాంటి వారు రాష్ట్రాన్ని పాలిస్తే ప్రజలు బాగుపడరు. సీఎం పదవి భగవంతుడు ఇచ్చిన వరమని జగన్ గ్రహించాలి. ఈసారి టీడీపీ ప్రభుత్వం రాకుంటే మనం గుండు కొట్టుకోవాల్సిందే. టీడీపీకి అన్ని జిల్లాల్లో మంచి స్పందన వస్తోందన్నారు.

# ప్రజాసేవలో తరిస్తున్నా!

● క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ● పులివెందులలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులు ● వైఎస్సార్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ దస్తగిరి కుమారుడు, కుమార్తెల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్



వైఎస్ఆర్ జిల్లా పులివెందుల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి సోమవారం పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చిలో ప్రార్థనల అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇక్కడికి విచ్చేసిన బంధువర్గానికి, స్నేహితులు, ఆప్తులు, అభిమానులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలతో పాటు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది ఈ క్రిస్మస్ పర్వదినం రోజున తన సొంత గడ్డపై కుటుంబ సభ్యులు, బంధుగణం, స్నేహితులతో కలిసి పండుగ వేడుకలో పాల్గొనడం తన మనసుకు ఎంతో ఆనందాన్నిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి తల్లి వైఎస్ విజయమ్మ, సతీమణి వైఎస్ భారతి తో పాటు వైఎస్ ప్రకాష్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలవు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఎమ్మెల్యే డా.డి. సుధా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పలువురు జిల్లాస్థాయి అధికారులు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా చివరి రోజు సోమవారం ఉదయం సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు ముగించుకుని ఉదయం 11.15 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భాకరాపురం హెలిప్యాడ్ చేరుకున్నారు. అంతకు ముందు చర్చి నుండి రోడ్డు మార్గాన బయలుదేరిన ఆయన పట్టణంలోని గాయత్రీ కాలనీలో ఇటీవలే కుమారుని వివాహం చేసిన వైఎస్ఆర్సిపి నాయకుడు నల్లచెరువుపల్లి రవి ఇంటికి వెళ్లి నూతన దంపతులను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. అక్కడి నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి భాకరావురం హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడ స్థానిక నాయకులతో మాట్లాడి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి బయలు దేరి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ దస్తగిరి నివాసంలో ఆయన కొడుకు, ఇద్దరు కూతుళ్ళ వివాహ వేడుకలలో పాల్గొనేందుకు మైదుకూరుకు వెళ్లారు. మునిసిపల్ మునిసిపల్ చైర్మన్ వర్రపసాద్, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, పాడా ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, ఎస్పీ సిద్ధార్థ కౌశల్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు



కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా గోపవరం, కడప, ఇడుపులపాయ, సింహాద్రిపురం, పులివెందుల పర్యటన పూర్తి చేసుకుని కడప విమానాశ్రయం నుంచి తిరిగి గన్నవరం విమానాశ్రయానికి వెళ్లిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల నుండి ఘనంగా వీడ్కోలు లభించింది. సోమవారం కడప విమానాశ్రయంలో ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలవు సురేష్, జిల్లా కలెక్టర్ వి. విజయ రామరాజు, డి ఐ జి శాంతిల్ కుమార్, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పి చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ వైస్ చైర్మన్ జకీయా ఖానం, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బారెడ్డి, ఎం. వి. రామచంద్ర రెడ్డి, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, దాసరి సుధ, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, రాష్ట్ర ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మండలి ప్రధాన సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు పి. శివప్రసాద్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారులు శ్రీనివాస్, సురేష్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి వీడ్కోలు పలికారు.

## వాజ్‌పేయికి గవర్నర్ ఘన నివాళులు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని పురస్కరించుకుని సోమవారం రాజ్భవన్లోని దర్బార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బీజేపీ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ ఏపీలోని గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తుందని, బీజేపీ అభివృద్ధి నిరోధకంగా పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుందన్నారు. గ్రామ సడక్ యోజన వంటి గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధానమంత్రి వాజ్పేయి. సమాజంలోని అట్టడుగు ప్రజలకు సంక్షేమం అందించడమే బీజేపీ లక్ష్యం. కేంద్ర నిధులు గ్రామాలకు చేరకపోతే ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. ఏపీ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కేంద్రం ఇచ్చిన నిధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

అటల్ బిహారీ వాజ్పేయి రాజనీతి కలిగిన వ్యక్తి : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మాజీ ప్రధాని వాజ్ పాయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పురందేశ్వరి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీలో చేరిన పలువురు నేతలకు పురందేశ్వరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి రాజకీయ నాయకుడు కాదని, రాజనీతి కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అందరినీ కలుపుకొని పోయే వ్యక్తి వాజపేయి అన్నారు. నేటి తరం రాజకీయకులకు వాజపేయి ఆదర్శంగా నిలుస్తారన్నారు. అభివృద్ధి చెందిన దేశాన్ని 2047 కల్లా చూడాలన్నదే మోదీ లక్ష్యమని పురందేశ్వరి అన్నారు. ఇక విద్యా విధానంలో ప్రధాని మోదీ మార్పులు తెచ్చారన్నారు. కానీ బీజం పడింది మాత్రం వాజపేయి హయాంలోనేనన్నారు. సర్వ శిక్ష అభియాన్ ద్వారా పిల్లలకు యూనిఫారం, బూట్లు ఇవ్వాలని వాజపేయి ఎప్పుడో నాంది పలికారన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం అవన్నీ తామే ఇస్తున్నామని చెప్పుకుంటున్నారున్నారు. పారదర్శకతకు నాంది వాజపేయి హయాంలో పలికినా ప్రధాని మోదీ పాటిస్తున్నారన్నారు. వాజపేయి నిజమైన వారసులు బీజేపీ కార్యకర్తలేనన్నారు. 7 న విశాఖలో ఓబీసీ మోర్చా బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నామని పురందేశ్వరి పేర్కొన్నారు.

## ట్యాబ్‌ల పంపిణీలో రూ.1,250 కోట్ల కుంభకోణం

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లు, వాటికి అవసరమైన కంటెంట్ సమకూర్చడంలో రూ.1,250 కోట్ల అవినీతి జరిగిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. గతేడాది రూ.9 వేలు విలువ చేసే ఒక్కో ట్యాబ్‌ను రూ.13 వేలకు కొనుగోలు చేశారన్నారు. ఈ ఏడాది రూ.12 వేలు ఉన్న ట్యాబ్‌ను రూ.17,500కు కొన్నారని చెప్పారు. ఇలా ట్యాబ్‌ల కొనుగోళ్లలో రూ.250 కోట్ల అవినీతి జరిగితే కంటెంట్‌లోనూ రూ.వెయ్యి కోట్ల పెద్ద కుంభకోణం జరిగిందన్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బైజూస్ వంటి సంస్థకు ఈ ట్యాబ్‌లు, వాటికి కావాల్సిన కంటెంట్ అందించే బాధ్యతను జగన్ ప్రభుత్వం అప్పగించిందని మండిపడ్డారు. ఈ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీలోనూ జగన్ సర్కార్ అబద్ధాలు చెబుతోందని ఆక్షేపించారు.

# 6 హామీలకు దరఖాస్తులు సరే. కొత్త రేషన్ కార్డులేవి?

● రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి ● తక్షణమే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలి ● 6 గ్యారంటీల హామీలను వారికి సైతం వర్తింపజేయండి ● గ్యారంటీల అమలుకు నిధులెలా సమకూరుస్తారు? ● అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణను ఎట్లా గట్టెక్కిస్తారో సమాధానం చెప్పాలి ● ముస్లిం దేశాలే నిషేధించిన తబ్లిక్ జమాతేకు నిధులెట్లా ఇస్తారు? ● కోవిడ్ మహమ్మారి ప్రబలడానికి తబ్లిక్ జామాతే కారణం ● ఉగ్రవాదులను తయారు చేసే సంస్థకు నిధులివ్వడం వెనుక ఉద్దేశమేంటి? ● ప్రభుత్వం తక్షణమే నిధులను ఉపసంహరించుకోవాలి ● ఇలాంటి సంస్థలను ప్రోత్సహిస్తే శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదం ● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



సూర్య కరీంనగర్ ప్రతినిధి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రధానమైన 6 హామీలను అమలు చేసేందుకు దరఖాస్తులను స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వాగతించారు. అయితే తెల్ల రేషన్ కార్డే అందుకు ప్రధాన అర్హతగా పేర్కొనడం పట్ల సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. ఇప్పటికే 10 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంకా లక్షలాది కుటుంబాలు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వేచి చూస్తున్నారు. వాళ్లందరికీ ఏ విధంగా న్యాయం చేస్తారుఅని ప్రశ్నించారు. తక్షణమే కొత్త రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానించాలని కోరారు. దీంతోపాటు రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్దిదారులను గుర్తించి 6 పథకాలను అమలు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని పురస్కరించుకుని జిల్లా పార్టీ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వాజ్ పేయి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పదవుల కోసం ఎంతటికైనా దిగజారే వ్యక్తులు, పార్టీలున్న ఈరోజుల్లో నమ్మిన సిద్దాంతం కోసం, విలువల కోసం ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవులనే త్రుణ ప్రాయంగా వదిలేసుకున్న మహా నాయకుడు అని అన్నారు.

ప్రజాస్వామ్య ఫలాలను అట్టడుగునున్న పేద వాడి వరకు తీసుకెళ్లాలనే శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను, సిద్ధాంతాలతోపాటు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తప్పకుండా అమలు చేసిన గొప్ప నాయకుడని అన్నారు.జన సంఘ్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న క్రమంలో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా దేశమంతా జరిగిన కాంగ్రెస్ వ్యతిరేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా జనతా పార్టీ అలయన్స్ ప్రభుత్వ ఏర్పాటులో చురుకైన పాత్ర పోషించిన నాయకుడు వాజ్ పేయి అని అన్నారు. నాటి ప్రభుత్వంలో చేరినప్పటికీ జన సంఘ్ లో ఉన్న వాళ్లు ఆర్ఎస్ఎస్ సభ్యత్వం వదులుకోవాలంటూ ఒత్తిళ్లు రావడంతో తమకు పదవులు ముఖ్యం కాదని రాజీనామా చేసి బయటకు వచ్చి సిద్ధాంత నిబద్దతను చాటి చెప్పి భారతీయ జనతా పార్టీని నెలకొల్పిన గొప్ప నాయకుడు వాజ్ పేయి అని అన్నారు.2 ఎంపీ సీట్లకే పరిమితమైన బీజేపీని ఆ తరువాత ప్రభుత్వంలోకి తీసుకొచ్చేందుకు అలుపెరగని పోరాటం చేసి మూడుసార్లు ప్రధాని పదవిని చేపట్టి అవినీతి మచ్చలేకుండా నిజాయితీగా, పారదర్శకంగా ప్రజారంజకంగా పాలించిన నేత వాజ్ పేయి అని అన్నారు. పార్లమెంట్ బలనిరూపణలో ఏఐడీఎంకే అధినేత జయలలిత మద్దతు ఉపసంహరించుకోవడంతో ఒకే ఒక్క ఓటు తక్కువై ప్రభుత్వాన్ని కోల్పోయారు. ఆనాడు ఇతర పార్టీల ఎంపీలు బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ..... అంతకుముందు దేశాన్ని నడిపిన పాలకులు ఎంపీలను కొనుగోలు చేసి ఐదేళ్లపాటు ప్రభుత్వాన్ని నడిపి ప్రజాస్వామ్య విలువలకు పాతరేసిన దాఖలాలున్నప్పటికీ.... నేను ప్రజల వద్దకే వెళతానే తప్ప ఇట్లాంటి నీతిమాలిన పనులు చేయబోనంటూ ఏకంగా అత్యున్నత ప్రధానమంత్రి పదవినే వదులుకుని తిరిగి ఎన్నికల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నిజాయితీపరుడు వాజ్ పేయి జీవితం నేటి రాజకీయ నేతలకు, పాలకవర్గాలకు ఆదర్శనీయం అని అన్నారు.గాంధీజీ కలలు కన్న రామ రాజ్యం... గ్రామ స్వరాజ్య స్థాపన కోసం నిరంతరం పరితపించి అమలు చేసిన మహనీయుడు వాజ్ పేయి గారు. గ్రామీణ సడక్ యోజనతో దేశంలోని అన్ని మారుమూల గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత వాజ్ పేయి గారిదే. స్వర్ణ చతుర్భుజీ పేరుతో 4 లేన్లు, 6 లేన్ల జాతీయ రహదారులను ఏర్పాటు చేసి ప్రజలకు రవాణా మార్గాలను సులభతరం చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు. ఇవే కాదు.. ఎయిర్, రైలు కనెక్టవిటీ విషయంలోనూ వాజ్ పేయి ముందుచూపు అందరికీ ఆదర్శనీయం అని అన్నారు.నిజం చెప్పాలంటే వాజ్ పేయి నిజమైన వారసుడు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని అన్నారు. మహనీయులను గుర్తుంచుకోవడమంటే వారి జయంతి, వర్ధంతిలు జరుపుకోవడానికే పరిమితం కాదని నిరూపిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ అని అన్నారు. వాజ్ పేయి ఆలోచనలకు అనుగుణంగా ఆయన బాటలో నడుస్తూ నేడు భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దుతున్న నాయకుడు నరేంద్రమోదీఅని అన్నారు. దేశాన్ని అర్ధశతాబ్దానికిపైగా పాలించిన కాంగ్రెస్ నేతల పాలనలో ప్రభుత్వం లబ్దిదారులకు రూపాయి విడుదల చేస్తే అందులో 15 పైసలు మాత్రమే వారికి అందేది. మిగిలిన పైసలన్నీ దళారుల చేతుల్లోకి వెళ్లేవని నాటి ప్రధాని రాజీవ్ గాంధీ గారే ఒప్పుకున్న కఠోర సత్యం. పాలనలో అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారులకు అందజేయాలనే మహా సంకల్పంతో జీరో బ్యాలెన్స్ తో కొట్లాది మంది పేదలకు బ్యాంకు అకౌంట్లను తెరిపించిన ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లోకే నగదు బదిలీ చేస్తున్న గొప్ప నాయకుడు మోదీ గారు. ఈరోజు గ్యాస్ సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి, పెన్షన్లు సహా అనేక నగదు బదిలీ పథకాలన్నీ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి పడుతున్నాయంటే అది మోదీగారి చలువే. 2 వందల 25 కోట్లకుపైగా కరోనా డోసులతో దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన ప్రాణదాత మోదీగారు. అలాంటి వ్యక్తి మళ్లీ ప్రధాని కావడం ఈ దేశానికి అవసరం అందుకే రాబోయే ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజారిటీ అందించి ముచ్చటగా మూడోసారి మోదీని ప్రధానిని చేద్దాం. ఈ దేశ ప్రగతిలో భాగస్వాములం అవుదామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అందుకోసం దరఖాస్తులను ఆహ్వానించడాన్ని బీజేపీ పక్షాన స్వాగతిస్తున్నాం. ఎన్నికలు రాబోతున్నాయి. అంతలోపే లబ్దిదారులను గుర్తించాలి. ఎన్నికల సాకుతో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా దరఖాస్తులకే పరిమితం కావొద్దని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గతంలో నమ్మించి మోసం చేసింది. హామీలిచ్చి చేతులు దులువుకోవడంవల్లే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఆ తప్పు కాంగ్రెస్ చేయొద్దని కోరుతున్నా. నిజమైన లబ్దిదారులను గుర్తించే విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరుతున్నా.. అట్లాగే బీజేపీ కార్యకర్తలంతా అర్హులైన వారందరిని గుర్తించి దరఖాస్తు చేయించాలని కోరుతున్నానని అన్నారు.అట్లాగే గత 10 ఏళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. ఇప్పటికే 10 లక్షలకు పైగా కుటుంబాలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నాయి. ఇంకా దరఖాస్తు చేయని వారు లక్షల్లో ఉన్నారు. వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతోపాటు 6 ప్రధాన హామీలకు సంబంధించి లబ్ది చేకూర్చేలా చేయాలని కోరుతున్నా ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల్లోనే 6 పథకాలను అమలు చేయాలని కోరుతున్నాకొత్త రేషన్ కార్డులు ఎప్పుడిస్తారో, ఎప్పటిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేసి కాంగ్రెస్ 6 పథకాలను అందిస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలి అని అన్నారు.బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లోనే ఆ పార్టీని తిరస్కరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీదారు కానేకాదు. ఎంపీ ఎన్నికలంటేనే మోదీ ఎన్నికలనే భావన ప్రజల్లో ఉంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం తథ్యం. బీఆర్ఎస్ డిపాజిట్లు గల్లంతు కావడం తథ్యం అని అన్నారు.బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించినా కేసీఆర్ కొడుకుకు అహంకారం తగ్గలేదు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా భ్రమల్లో ఉంటూ మాట్లాడుతున్నడు శ్వేత పత్రం స్వేద పత్రం అంటు అక్షరాలు మార్చి ఒకరికొకరు పత్రాలు రిలీజ్ చేసుకుంటున్నరని అన్నారు. నేనడుగుతున్నా 50 లక్షల కోట్ల ఆస్తులు సృష్టిస్తే తెలంగాణలో 6.75 లక్షల కోట్ల అప్పులు ఎట్లా చేశారు? భూములెందుకు అమ్ముకున్నడు? జీతాలెందుకు ఇవ్వలేపోయిండు? బహుశా కేసీఆర్ కుటుంబమే తెలంగాణను అడ్డుపెట్టుకుని 50 లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకుని విదేశాల్లో పెట్టుబడులు పెట్టుకున్నట్లున్నరని ఆరోపించారు.

కేంద్రం ఇచ్చిన నిధులను డైవర్ట్ చేసిందెవరు? వైకుంఠధామాలుసహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే. జాతీయ రహదారుల నిధులన్నీ కేంద్రానివే. చివరకు పంచాయతీలకు ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లించి సర్పంచులకు బిల్లులివ్వకుండా దివాళా తీయించింది మీరు కాదా? బస్తీ దవాఖానాలకు కేంద్రం నిధులిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా గొప్పలు చేసుకుంటూ ప్రజలను మోసం చేసిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదే.. కోవిడ్ టైంలో మోదీ ప్రభుత్వం ప్రజలకు భరోసా ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వడంతోపాటు 80 దేశాలకు పైగా ఉచితంగా వాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీదే.. సిగ్గులేకుండా బీఆర్ఎస్ అన్నీ తామే చేసినట్లుగా చెప్పుకుంటే ప్రజలు నవ్వుకుంటున్నరని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం 6 లక్షల 75 కోట్ల రూపాయల అప్పుల్లో మునిగి ఉంది. జీతాలివ్వలేని పరిస్థితుల్లో ఉంది.

## పేదలకు చెందాల్సిన నిధులు వైసీపీ నేతల జేబుల్లోకి

**ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్**



ఏలూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : కేంద్రం ఇచ్చిన నిధులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సొంత పథకాలకు వాడుకున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. గత ఐదేళ్లలో ఉపాధి హామీ కింద కేంద్రం రూ. 36వేల కోట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ఏలూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ఇచ్చే నిధులను మళ్లించడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన నిధులు కూడా రాష్ట్రం ఇవ్వలేదు. పేదలకు చెందాల్సిన నిధులువైసీపీ నేతల జేబుల్లోకి వెళ్తున్నాయి. దీనికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ఉద్యమాలు చేస్తున్నాం. ఢిల్లీ వెళ్లి పిర్యాదు చేసినా చర్యల్లేవని, కేంద్ర ఆర్థికశాఖ స్పందించలేదని వైవీబీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## ఆటల మాటున నిధుల దోపిడీకి కుట్ర

**బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్**



అనంతపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : 'ఆడుదాం ఆంధ్ర' అంటూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం జనాల జీవితాలతో ఆటలాడుతోందని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఆటల మాటున నిధుల దోపిడీకి కుట్ర పన్నారని ఆరోపించారు. దేశంలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే జగన్ మాత్రం ఏపీని మాయ మాటలతో నడుపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఈ క్రమంలో ప్రజలను హింసిస్తున్న సీఎం జగన్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు అంటూ చురకలు అంటించారు. క్రీస్తు బోధనలతోనైనా జగన్‌లో మార్పురావాలని సత్యకుమార్ అన్నారు.



## మేడారంకు పోటెత్తిన భక్తజనం

**ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మహాజాతర**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 2024 మేడారం మహాజాతరకు ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మహాజాతర తేదీలను ఖరారు చేశారు. కానీ భక్తజనం మాత్రం ముందే లక్షలాదిగా మేడారంకు తరలి వస్తున్నారు. మూడు రోజులు వరుసగా సెలవుదినాలు రావడంతో లక్షల సంఖ్యలో భక్తులు మేడారంకు క్యూ కట్టారు. సమ్మక్క-సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న ఆదివారం ఒక్కరోజే సుమారు రెండు లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చి సమ్మక్క-సారక్క దేవతలు దర్శించుకుంటున్నారు. సమ్మక్క-సారక్క దేవతలకు ప్రీతికరమైన నిలువెత్తు బెల్లం మొక్కులు సమర్పిస్తున్నారు. రోజుకు లక్షకు పైగానే భక్తులు సమ్మక్క సారక్క దేవతలు దర్శించుకోవడం చర్చగా మారింది. జాతరకి ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ భక్తులు ఇంత పెద్ద సంఖ్యలో ముందే ఎందుకు తరలివస్తున్నారని చర్చ జరుగుతుంది. అయితే జాతర సమయం వరకు మళ్లీ కరోనా కేసులు పెరిగిపోతే రావడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందస్తుగా వచ్చి సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నామని కొందరు స్థానికులు అంటున్నారు. మరి కొందరు స్థానికులు మాత్రం జాతర సమయంలో లక్షలాది మంది భక్తులతో కిక్కిరిసిపోయి ఉంటుంది. జాతర సమయంలో తోపులాటలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి కుటుంబ సమేతంగా ఆ సమయంలో దర్శనం చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందే వచ్చి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుంటున్నామని అంటున్నారు. సమ్మక్క సారక్క దేవతలకు ప్రీతికరమైన బెల్లం మొక్కులు సమర్పించడంతో పాటు కోళ్లు, మేకలను మొక్కులు చెల్లించుకుంటున్నారు. అయితే జాతరకు ముందుగానే భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిపోవడంతో అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. జాతరకు వచ్చే నాలుగు ప్రధాన రహదారులలో ప్రత్యేకంగా పార్కింగ్కు కూడా ఏర్పాటు చేశారు. స్థానిక మంత్రి సీతక్క కూడా ఈ రోజు మేడారంలో పర్యటించారు.

# ఓటమితో కుంగిపోవద్దు

- ఓడిపోయినవారే అసెంబ్లీ ఇంచార్జ్లు ● లోక్ సభ ఎన్నికలకు సమాయత్తం కావాలి ● అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించుకోవాలి ● జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలి ● కర్ణాటక మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్ ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్




తెలంగాణ బ్యూరోప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఏమాత్రం కుంగిపోవద్దని... ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇంఛార్జులని... తమ తమ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ కేడర్కు సూచించారు. సోమవారం ఆయన చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గం నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఎంపీ రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలువునిచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించుకోవాలని, పార్టీని బలోపేతం చేయాలన్నారు. జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశం అనంతరం ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తనను చేవెళ్ల ఎంపీగా పోటీ చేయమని కేటీఆర్ చెప్పారని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశనం చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినందున ఇక బీఆర్ఎస్ ఖాళీ అవుతోందని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, దీనిని తిప్పికొట్టాలని సూచించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిన స్థానాలపై ఈ లోక్ సభ ఎన్నికల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

**కర్ణాటక మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్ :** రైతులకు ఒకే ఒక్క కోరిక ఉందని.. ప్రతి ఏడాది కరువు రావాలని వారు కోరుకుంటున్నారని కర్ణాటక మంత్రి శివానంద్ పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనివల్ల ప్రభుత్వం నుంచి రుణమాఫీ డిమాండ్ చేయవచ్చని వారు ఆశపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. బెళగావిలో జరిగిన ఓ సమావేశంలో రైతు రుణమాఫీలపై మంత్రి శివానంద్ పాటిల్ స్పందించారు. రైతులకు కరెంటు, నీరు ఉచితంగా లభిస్తున్నాయని.. ఎంతోమంది ముఖ్యమంత్రులు రాష్ట్రంలో వ్యవసాయరంగ బలోపేతానికి సహకారం అందించారని తెలిపారు. కానీ రైతులు మాత్రం ప్రతి ఏటా కరువు రావాలని కోరుకుంటున్నారని దీనివల్ల ప్రభుత్వం నుంచి రుణమాఫీ పొందవచ్చని భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. అలా మీరు కోరుకోవడం సరికాదంటూ రైతులకు సలహాలు కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్మీడియాలో వైరల్గా మారింది. రైతులపై శివానంద్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా దుమారం రేవుతున్నాయి. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఖండించారు. శివానంద్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎంతటి దుర్భర పరిస్థితుల్లోనైనా సరే రైతులు కరువును కోరుకోరని స్పష్టం చేశారు. కాగా, శివానంద్ పాటిల్ రైతులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారేమీ కాదు. గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు అందించే పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచిన తర్వాత రైతుల ఆత్మహత్యలు గణనీయంగా పెరిగాయని ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి.

## ఈ నెల 28న తెలంగాణకు అమిత్ షా

- మండల అధ్యక్షులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు వరకు 1200 మందితో భేటీ ● లోక్సభ ఎన్నికలపై దిశానిర్దేశం
- అదే రోజు బీజేపీ శాసన సభా పక్ష నేత ఎంపిక



తెలంగాణ బ్యూరోప్రతినిధి: లోక్సభ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో ఈనెల 28వ తేదీన కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్ కలాన్లో పార్లమెంట్ ఎన్నికలపై అమిత్ షా సమావేశం నిర్వహించనున్నారు. మండల అధ్యక్షుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు 1200 మందితో భేటీ కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అదే రోజు అసెంబ్లీలో బీజేపీ శాసనసభ పక్ష నేతను నిర్ణయించనున్నారు. తెలంగాణా రాష్ట్రంలో పది పార్లమెంట్ సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రూపొందిస్తోంది. గత లోక్సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచింది. ఇదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సీనియర్లు కిషన్ రెడ్డి, డీకే అరుణ, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు, జితేందర్ రెడ్డి, చాడా సురేష్ రెడ్డి, కొండా, బూర నర్సయ్య గౌడ్ తదితరులు సిద్ధమవుతున్నారు.

# రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

- మిల్లర్లకు మంత్రి ఉత్తమ్ హెచ్చరిక ● హుజూర్నగర్లోని రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన పౌర సరఫరాల శాఖ మంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్న రైస్ మిల్లర్లు, ఇతరులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం హుజూర్ నగర్లోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం, ఇతర సేవల నాణ్యతను పరిశీలించిన అనంతరం ఉత్తమ్కుమార్రెడ్డి రేషన్ బియ్యం పక్కదారి పట్టడం, దుర్వినియోగంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణలోని దాదాపు 54 లక్షల మంది రేషన్ కార్డు దారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి 5 కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 1 కిలోల బియ్యం అందుతున్నాయని అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం మరో 35 లక్షల మంది రేషన్ కార్డుదారులకు ప్రతి నెలా 6 కిలోల బియ్యాన్ని అందిస్తుందని వివరించారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ల నుండి మొత్తం సేకరణ ఖర్చు కిలోకు రూ. 39. అయితే, దాదాపు 70-75% రేషన్ బియ్యాన్ని మిల్లర్లు మరియు ఇతర అసాంఘిక సంస్థలు రీసైకిల్ చేస్తున్నాయని ఆయన ఎత్తిచూపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్గా పరిగణిస్తుందని బియ్యం రీసైక్లింగ్లో ఎవరైనా ప్రమేయం ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్న మిల్లర్లు లేదా ఇతర వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఆయన చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్పై దాదాపు 56,000 కోట్ల రూపాయల భారీ అప్పుల భారం మోపిందని, 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పు రూ.3300 కోట్లు మాత్రమేనని ప్రస్తుతం రేషన్ పంపిణీ, వరి ధాన్యం సేకరణ బాధ్యత కలిగిన కార్పొరేషన్ వార్షిక వడ్డీ భారం రూ.3,000 కోట్లు దాటిందని. గత ప్రభుత్వం ఈ శాఖ పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో దశాబ్ద కాలంగా కార్పొరేషన్కు రూ.11 వేల కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన వివరించారు అంతేకాకుండా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సెక్యూరిటీ లేదా బ్యాంక్ గ్యారెంటీ లేకుండా రైస్ మిల్లర్లకు రూ.22,000 కోట్ల విలువైన వరి నిల్వలను అప్పగించిన విధానాన్ని ఆయన విమర్శించారు. కార్పొరేషన్ ఇప్పుడు ప్రమాదకర మరియు ఆందోళనకరమైన స్థితిలో ఉందని. కర్ణాటక మరియు తమిళనాడు తెలంగాణ ప్రభుత్వం నుండి గణనీయమైన బియ్యం నిల్వలను కొనుగోలు చేయడానికి ముందుకొస్తే, గత ప్రభుత్వం, రాజకీయ కారణాల వల్ల, బియ్యాన్ని గోడౌన్లలో పాడైపోవడానికి కారణమైంది అన్నారు బియ్యాన్ని కర్ణాటకకు మార్కెట్ ధరలకు విక్రయించకుండా వడ్డీ ఖర్చులతో కార్పొరేషన్పై భారం మోపిందని. మరియు తమిళనాడు గణనీయమైన వడ్డీ భారంతో, కార్పొరేషన్ ఆందోళనకర పరిస్థితిలో ఉందని ఆయన అన్నారు. మేము కర్ణాటక మరియు తమిళనాడుకు బియ్యం విక్రయాలను పరిశీలిస్తున్నామని మరియు పారదర్శక యంత్రాంగం ద్వారా వరి నిల్వలను బహిరంగంగా విక్రయించాలని చూస్తున్నామని అన్నారు కార్పొరేషన్ను దాని ప్రమాదకర స్థితి నుండి రక్షించడానికి మేము ప్రయత్నాలు చేస్తున్నాము అని ఆయన ప్రకటించారు. కార్పొరేషన్లో చివరి సారిగా 2018-19 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ పూర్తయిందని ఉత్తమ్కుమార్రెడ్డి తెలిపారు. కార్పొరేషన్లో ఆడిట్ను వేగవంతం చేసి, రేషన్ కార్డుదారులకు, ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు సేవలను మెరుగుపరిచేందుకు, శాఖను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు

## కోవిడ్ కొత్త వేరియంట్ కిషన్ రెడ్డి హెచ్చరికలు

- కొవిడ్ వేరియంట్ జేఎన్.1 కేసుల సంఖ్య పెరుగుతోందన్న కిషన్ రెడ్డి ● అవసరమైతే కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తామని వెల్లడి ● ప్రమాదం కాదని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతున్నారన్న కిషన్ రెడ్డి ● అయినా కొవిడ్ కట్టడికి ప్రజలు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసుల సంఖ్య పెరుగుతోందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన తిలక్ నగర్లోని ఫీవర్ ఆసుపత్రికి వెళ్లి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరోనా మహమ్మారిపై రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. అవసరమైతే కొవిడ్ కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తామన్నారు. కొత్త వేరియంట్ జేఎన్.1 వ్యాప్తి వేగంగా ఉంటోందన్నారు. అయితే ప్రమాదకరం కాదని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతున్నారని తెలిపారు. కొవిడ్ కట్టడికి ప్రజలు కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించామన్నారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## కేటీఆర్ అహంకారం ఇంకా తగ్గలే: బండి సంజయ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ వంద రోజుల్లో అమలు చేయాలని బీజేపీ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ డిమాండ్ చేశారు. దరఖాస్తుల స్వీకరణను స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ మాదిరిగా నామమాత్రంగా దరఖాస్తులు తీసుకోవద్దన్నారు. దరఖాస్తుల స్వీకరణ రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. అన్నిటి కంటే ముందు రేషన్ కార్డులు ఇవ్వాలని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కార్యకర్తలు కూడా దరఖాస్తుల్లో పాల్గొనాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందన్నారు. బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదన్నారు. కేటీఆర్ అహంకారం ఇంకా తగ్గలేదన్నారు. కేటీఆర్ అహంకారం బీఆర్ఎస్ కొంప ముంచిందన్నారు. 50 లక్షల కోట్ల సంపద సృష్టిస్తే.. ఒకటో తేదీన జీతాలు ఎందుకు ఇవ్వలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. భూములు ఎందుకు అమ్మాల్సి వచ్చిందని నిలదీశారు. దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదా కేటీఆర్ అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

# సుపరిపాలన బిజెపితోనే సాధ్యం

- ఎన్‌డిఏ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఎన్నో మార్పులు ● ప్రతి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేత ● రాబోయే రోజుల్లో దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం ● వాజ్‌పేయ్ సర్వశిక్షా అభియాన్ స్ఫూర్తితో.. మోదీ ప్రభుత్వం
- సుపరిపాలనా దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా డిసెంబర్ 25న దేశవ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి అంత్యోదయ నినాదంతో భారతదేశంలో సుపరిపాలనకు సరికొత్త నిర్వచనాన్ని చెప్పారు. ఇవాళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం కూడా అటల్ బిహారీ వాజ్పేయి చూపిన మార్గంలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం బాటలో నడుస్తోంది. 1999లో వాజ్పేయి నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత టెలికాం రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చింది. ఇవాళ మోదీ ప్రభుత్వం ప్రతి గ్రామానికీ ఆప్టికల్ ఫైబర్ సేవలను అందించే లక్ష్యంతో పనిచేస్తోంది. 2 లక్షలకు పైగా గ్రామ పంచాయతీలను బ్రాడ్బ్యాండ్ ఇంటర్నెట్తో అనుసంధానం చేసింది. వాజ్పేయి టెలికమ్యూనికేషన్ విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక వ్యవస్థలో సాంకేతికతను తీసుకొచ్చి (జన్ ధన్-ఆధార్ మొబైల్) ని అమలు చేశారు. జేఏయం ద్వారా.. దేశ ఆర్థిక సేవల రంగంలో చారిత్రకమైన మార్పులు వచ్చాయి.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా.. వాజ్పేయి గారి ప్రభుత్వం 1999లో గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసింది. 2003లో నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎన్సీఎస్టీ) ను ఏర్పాటుచేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కారు కూడా.. గిరిజనుల సాధికారతకోసం, వారి ఆర్థిక, సాంస్కృతిక వికాసం కోసం చాలా కార్యక్రమాలు చేపట్టారు. వాజ్పేయి ప్రభుత్వం 1998లో పోఖ్రాన్లో అణు పరీక్షలు నిర్వహించింది. ఇది సుపరిపాలనలో కీలకమైన అంశం. జాతీయ భద్రత అంశంలో వాజ్పేయి ఆలోచనను నరేంద్రమోదీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. దేశ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అడుగులేసిన దూరదృష్టి గల నేత వాజ్పేయి. 2001లో తూర్పు రష్యాలోని సాఖలిన్-ఐ ఆయిల్ గ్యాస్ ఫీల్డ్లో వ్యూహాత్మకంగా 1.7 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 20% వాటాను సంపాదించుకుంది. మోదీ ప్రభుత్వం 20కి పైగా దేశాల్లో ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టింది. భారత పౌరులకు ఇంధన భద్రతను సునిశ్చితం చేసే లక్ష్యంతో గ్లోబల్ జియో-పొలిటికల్ పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోంది. వాజ్పేయి గారి.. స్వప్నమైన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్టు - స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు.. స్వాతంత్ర్య భారతంలో అతిపెద్ద జాతీయ రహదారుల నిర్మాణ ప్రాజెక్టుగా నేటికీ కీర్తించబడుతోంది. ప్రధాని నరేంద్రమోదీ. భారతమాల ప్రాజెక్టు, ప్రగతి (ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్), పీఎం గతిశక్తి యోజన వంటి ప్రాజెక్టులు వాజ్పేయి సుపరిపాలనను సరికొత్త ఎత్తులకు తీసుకెళ్తున్నారు. 1998లో వాజ్పేయి కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. దీని ద్వారా రైతులు తమ పంట ఉత్పత్తి అవసరాలకోసం బ్యాంకుల వద్ద రుణాలు తీసుకునే విషయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. నరేంద్రమోదీ ప్రభుత్వం కూడా మరెన్నో రైతు అనుకూల సంస్కరణలు తీసుకొచ్చింది. వాజ్పేయి. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసి ఆయా రాష్ట్రాల సమస్యలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారు. వాజ్పేయి ఈ విజన్ను ముందుకు తీసుకెళ్తూ ప్రధాని మోదీ యాక్ట్ ఈస్ట్ పాలసీని ప్రవేశపెట్టి ఈశాన్యరాష్ట్రాలను అష్టలక్ష్మిగా పిలుస్తూ ఆ రాష్ట్రాల అభివృద్ధికి 10% జీబీఎస్ కేటాయిస్తున్నారు. ఎప్పటికప్పుడు ఆ పనులను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వాజ్పేయి నేతృత్వంలో భారతదేశాన్ని స్వయంసమృద్ధిగా మార్చడం, దిగుమతులు తగ్గించడంపై వంటి ఆర్థిక సంస్కరణలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని మోదీ ప్రభుత్వం కూడా దేశాన్ని ఆత్మనిర్భరంగా మార్చేందుకు.. వాజ్పేయి చూపిన బాటలో పయనిస్తోంది. ఆర్థిక క్రమశిక్షణ దేశవ్యాప్తంగా ఉండాలన్న సంకల్పంతో వాజ్పేయి. ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్మెంట్ ( ఎఫ్ ఆర్ బి ఎం) చట్టాన్ని తీసుకొచ్చారు. దీనికి కొనసాగింపుగా.. మోదీ ప్రభుత్వం ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్ (దివాళా కోడ్) తీసుకొచ్చింది. సాధారణ సేల్స్ టాక్స్ స్థానంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను)ను వాజ్పేయి ప్రభుత్వం తీసుకొచ్చింది. 2017, జూలై 1 నుంచి జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా కరువు, వరదల సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు వాజ్పేయి ప్రభుత్వం నదుల అనుసంధానతను తెరపైకి తీసుకొచ్చింది. వాజ్పేయి గారి స్వప్నాన్ని మోదీ నేతృత్వంలోని కేబినెట్ సాకారం చేసింది. వాజ్పేయి ప్రభుత్వం, మోదీ ప్రభుత్వం ఇద్దరి లక్ష్యాలు అంత్యోదయను సాకారం చేయడమే. ఈ దిశగా మోదీ సర్కారు విస్తృతంగా కృషిచేస్తోంది. పర్యావరణ పరిరక్షణతోపాటుగా దేశమంతా సమానమైన అభివృద్ధి ఫలాలు అందించే విషయంలోనూ బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణకోసం మిషన్ లైఫ్ను మోదీ సర్కారు తీసుకొచ్చింది. వాజ్పేయి 2001లో 14 లక్షల స్వయం సహాయక బృందాలు (ఎస్ సి హెచ్ జి హెచ్)ను ప్రకటించారు. దీని స్ఫూర్తితో మోదీ ప్రభుత్వం 2021లో సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. ఈ శాఖ ద్వారా.. స్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహకరమైన వాతారణాన్ని కల్పించేందుకు లఖ్పతి దీదీ, నమో డ్రోన్ దీదీ వంటి కార్యక్రమాలను తీసుకొచ్చింది. తొలిసారిగా వాజ్పేయి ప్రభుత్వం కేంద్రీయ విద్యుత్ నియంత్రణ కమిషన్ అనే క్వాసీ-జ్యుడిషి యల్ వ్యవస్థను ఏర్పాటుచేసింది. మోదీ ప్రభుత్వం కూడా మారుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంపై, విద్యుత్ రంగంలో సంస్కరణలపై దృష్టిసారించింది. వ్యవసాయ రంగంలో వాజ్పేయి ప్రభుత్వం సుపరిపాలన సంస్కరణలు మోదీ ప్రభు త్వం చాలా వేగంగా విస్తరింపజేసింది. వ్యవసాయ రంగంలో, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, తదితర అంశాలకు సంబంధించి తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా 2014లో 12 మెట్రిక్ టన్నులున్న భారత ఫుడ్ ప్రాసెసింగ్ సామర్థ్యం.. ఇవాళ 200 మెట్రిక్ టన్నులకు పెరిగింది. వాజ్పేయి సర్వశిక్షా అభియాన్ స్ఫూర్తితో.. మోదీ ప్రభుత్వం.. కనీసం పదిలక్షలమంది విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ వారిని సైంటిస్టులుగా తీర్చిదిద్దేందుకు 10వేల అటల్ టింకరింగ్ ల్యాబ్స్ను దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఏర్పాటుచేశారు. డిసెంబర్ 2000లో వాజ్పేయి ప్రభుత్వం పేదకుటుంబాలకోసం అంత్యోదయ అన్నయోజనను ప్రవేశపెట్టింది. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ మోదీ ప్రభుత్వం వన్ నేషన్ - వన్ రేషన్ కార్డ్ను తీసుకొచ్చింది. వాజ్పేయి భారతీయ భాషలను ప్రోత్సహించేవారు. నరేంద్రమోదీ కూడా నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ ఈ పి) ద్వారా ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనను ప్రోత్సహించాలని నిర్ణయించారు.

## కెటిఆర్ విడుదల చేసినది పస లేని స్వేద పత్రం

- వారు సృష్టించామంటున్న 50 లక్షల కోట్ల సంపద ఒక మిథ్య ప్రజలు నమ్మడం లేదు ● టిఆర్ఎస్ నేతలు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు ● కెసిఆర్, కేటీఆర్‌లు అహంకారంతో ఉన్నారు ● పీసీసీ ప్రధాన కార్యదర్శి నిరంజన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేటీఆర్ విడుదల చేసిన శ్వేత పత్రం లో పసలేదని టీపీసీసీ సీనియర్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ స్పష్టం చేశారు. కెసిఆర్ స్వేద పత్రం విషయంపై ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న పలికిన వారి దంబవు పలుకులు వారిలో ఇంకా అహంభావం, అహం కారం తగ్గ లేదనడానికి నిదర్శనమన్నారు. ప్రజలు ఓడించినా తమ పాలన సువర్ణ అధ్యాయమని, స్వర్ణయుగమని పేర్కొనడము సిగ్గు చేటనీ, తెలంగాణ కోసం కాంగ్రెస్ నాయకత్వంతో సుధీర్ఘ పోరాటం చేసి, సోనియా గాంధీని ఒప్పించి, పార్లమెంటులో తెలంగాణా బిల్లును పాస్ చేయించిన ది కాంగ్రెస్ నాయకులైతే , తెలంగాణా అనే పదాని కే అస్తిత్వం తెచ్చి పెట్టిన నాయకుడు కేసీఆర్యని ఇంకా చంకలు ఎగుర వేయడము కెటిఆర్ వెర్రితనానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాయ మాటలలో పడి రెండు సార్లు అధికారమిచ్చి అద్భుత అవకాశ మిస్తే , బంధుప్రీతి తో నిరంకుశ పాలన సాగించి పాలనను అవినీతి మయము చేశారు. త్యాగాల, బలిదానాల పోరాటముల ద్వారా ప్రజలు ఏమి ఆశించి తెలంగాణ తెచ్చుకున్నారనే విషయాన్ని మరిచి, తెలంగాణ లో ప్రజాస్వామ్యాన్ని మంట కల్పి రాచరిక పాలన కొనసాగించారన్నారు. కాళేశ్వరము ప్రాజెక్టుఅద్భుతము. మేడిగడ్డ లో తప్పు జరిగితే సరి చేయండి అంటున్న కెటిఆర్, అక్కడ పిల్లర్ కుంగు బాటు బయట పడిన రోజు అధికారము లో ఉన్నది వారే కదా? అప్పటికీ ఎన్నికల షెడ్యూల్ రాలేదు కదా? దిద్దుబాటు చర్యలు ఎందుకు తీసుకోలేదు? ఇది ఒక స్పీడ్ బ్రేకర్ అనుకుంటే పప్పులో కాలు వేసి నట్టే. కేసీఆర్, కెటిఆర్ ల అహంకారానికి , నిరంకుశ, దోపిడీ పాలన కు శాశ్వత అడ్డుకట్ట వేయాలనే నిశ్చిత అభిప్రాయ ముతోనే ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారు.కెటిఆర్ తాము చేసిన తప్పుడు పనులకు పశ్చాత్తాప పడకుండా పగటి కలలు కంటున్నారనీ విమర్శించారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
26 డిసెంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

డిసెంబర్ 23 వ తేదీన వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ జరగడం చాలా దారుణమైన విషయం. ఈ ఘటనలో 81 మంది విద్యార్థులు సస్పెన్షన్ అయ్యారు. ఆదిమ మానవుడు నుండి నాగరిక సమాజంలోకి మనిషి అడుగు పెట్టినా బుర్రలో ఎక్కడో దాగి ఉన్న పైశాచిక బుద్ధి అనుకూల పరిస్థితులలో బయటకు వచ్చి బుసలు కొడుతుంది. ఎదుటివారి నిస్సహాయక పరిస్థితే ఇవతలి వాడికి అనుకూల పరిస్థితి. విద్యార్థుల స్థాయిలో ఇది ర్యాగింగ్ రూపంలో బయట పడుతుంది. ర్యాగింగ్ ఓ పైశాచిక క్రీడ. సైకోయిజం. సూక్ష్మంగా చెప్పాలంటే ర్యాగింగ్ అనేది ఎదుటివాడిని ఇబ్బంది పెట్టి దానిని చూసి ఆనందపడే ఒక పాశవిక చర్య. ర్యాగింగ్ అనగా కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్థాపం కలిగించే రీతిలో ప్రవర్తించడం. మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవరపెట్టే వాస్తవం. దీని వలన అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయి. వేలాది మంది తెలివైన విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతున్నాయి. లోతుగా చూస్తే ఇది జూనియర్లపై వివక్షత చూపడమే. ఈ వివక్షత అనేది రంగు, జాతి, మతం, కులం, లింగం, ప్రాంతీయత, పుట్టిన ప్రదేశం, నివాస స్థలం, ఆర్థిక నేపథ్యం వంటి అనేక రూపాలలో ఉంటుంది. జూనియర్ శారీరకంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా అధిక స్థాయిలో ఉంటే ర్యాగింగ్ చేయడానికి భయపడతారు. ఏతా వాతా తెలివితేటలు ఉన్నా కూడా బలహీనులే బలవుతున్నారు. ఒక్కోసారి ఈ వేదనను భరించలేక తగు సమయంలో పరిష్కరించే వారు లేక ఆత్మహత్యలు కూడా చేసుకుం టున్నారు. ఈ ర్యాగింగ్లో లైంగిక వేధింపులు, స్వలింగ సంపర్క దాడులు, బట్టలు విప్పడం, బలవంతంగా అశ్లీల చర్యలు, సంజ్ఞలు, శారీరక హాని లేదా ఆరోగ్యానికి లేదా వ్యక్తికి ఏదైనా ఇతర ప్రమాదం కలిగించే చర్యలు ఉంటాయి. సీనియర్లు వారి యొక్క నోట్సులు రాయుంచుట,

## ర్యాగింగ్ ఓ రాక్షస క్రీడ...!!!

అకాడమిక్ టాస్కులును జూనియర్లతో చేయిస్తున్నారు. ఈ ర్యాగింగుకు ఓ రిషితేశ్వరి, ప్రీతి లాంటి వారు ఎంతో మంది బలయ్యారు.

ఏకే గంగూలీ నేతృత్వంలోని ధర్మాసనం "అందరూ ఒకే విధమైన మనస్తత్వంతో ఉండరు. కొందరు అత్యంత సున్నిత మనస్కులై చిన్నపాటి విషయాలకే ఉద్రేకానికి గురవుతుంటారు" అని పేర్కొంది. 1999లో విశ్వ జాగృతి విషయంలో సుప్రీం కోర్టు ర్యాగింగ్‌ను "మాట్లాడిన లేదా వ్రాసిన మాటల ద్వారా లేదా ఇతర విద్యార్థిని ఆట పట్టించడం లేదా అసభ్యంగా ప్రవర్తించడం, రౌడీ లేదా క్రమశిక్షణా రాహిత్యం వంటి ప్రభావంతో కూడిన ఏదైనా క్రమరహిత ప్రవర్తన. ఒక ఫ్రెషర్ లేదా జూనియర్ విద్యార్థిలో చికాకు, కష్టాలు లేదా మానసిక హాని కలిగించే లేదా భయం లేదా భయా న్ని పెంచే కార్యకలాపాలు లేదా విద్యార్థి సాధారణ కోర్సులో చేయని ఏదైనా చర్య లేదా ఏదైనా చేయమని విద్యార్థులను అడగడం మరియు ఒక ఫ్రెషర్ లేదా జూనియర్ విద్యార్థి యొక్క శరీరాకృతి లేదా మానసిక స్థితిని ప్రతికూలంగా ప్రభావితం చేసే విధంగా అవమానం లేదా ఇబ్బందిని కలిగించే లేదా సృష్టించే ప్రభావాన్ని కలిగించడం అని నిర్వచించింది. డెబ్బైవ దశకం చివరిలో ఒక ప్రాంతీయ ఇంజినీరిం గ్ కళాశాల లో ఇద్దరు ఫ్రెషర్లు మరణించిన తరువాత భారత ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటిసారి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వ జాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై గౌరవనీయులైన సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ని కోరడంతో న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేపీఎస్ ఉన్ని ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు యూజీసీ నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఉన్నీ కమిటీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ర్యాగింగ్‌పై చట్టాలు తీసుకురావాలని సూచించింది. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా సున్నిత త్వం కోసం చేపట్టాల్సిన పలు చర్యలను కమిటీ సిఫార్సు చేసింది. విద్యార్థులను ర్యాగింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను అడ్మిషన్లకు దూరంగా ఉంచాలని కూడా సూచించింది. విద్యార్థుల అడ్మిషన్ రద్దు నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించే వరకు శిక్షలు విధించాలని ఈ కమిటీ సూచించింది. తీవ్రతను బట్టి మూడు సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధించ వచ్చని తెలిపింది. 2006 లో గౌరవ సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు మరియు పద్ధతులను సూచించడానికి సి.బి.ఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కె రాఘవన్ ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ పలు కీలక పరిశీలనలు చేసింది. ర్యాగింగ్‌కు మానసిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక సహా అనేక అంశాలు కారణాలుగా ఉన్నాయని, ఇది ఉన్నత విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. పాఠశాల దశ నుంచే మానవీయ విలువలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించబడుతుంది అని చెప్పింది. ర్యాగింగ్ జరిగినట్లయితే యాజమాన్యం, ప్రిన్సిపల్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కమిటీ కొన్ని బలమైన సిఫార్సులు చేసింది. క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యు.జి.సి) ఉన్నత విద్యా సంస్థలలో ర్యాగింగ్ ముప్పును అరికట్టడంపై నిబంధనలు 2009 పేరున తీసుకువచ్చింది. దీని ప్రకారం ర్యాగింగ్ కి పాల్పడిన వారికి సస్పెన్షన్లు విధించవచ్చని, స్కాలర్‌షిప్ , ఫెలోషిప్లు నిలిపివేయొచ్చు. పరీక్షలకు హాజరుకాకుండా డీబార్ , పరీక్షల ఫలితాలు నిలుపుదల , హాస్టల్ నుండి బహిష్కరణ, అడ్మిషన్లు రద్దు వంటివి చేయొచ్చు. ఇంకా ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయొచ్చని తెలిపింది. వీటిని ఉన్నత విద్యా సంస్థలు తప్పని సరిగా పాటించాలని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేద చట్టాన్ని ప్రవేశపెట్టింది. ర్యాగింగ్ అనేది కళాశాలలే కాకుండా విద్యను బోధించే ఏ సంస్థ అయినా, అనాధశరణాలయం, విద్యార్థి వసతిగృహం, ట్యుటోరియల్ కాలేజీ వంటి విభాగాలన్నీ ఇదే కోవలోకి వస్తాయని. ఇవీ కాక ఈ సంస్థల వెలుపల కూడా అనగా రోడ్లు, బస్సులు ఆగే ప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, వైద్యశాల వంటి ప్రదేశాలన్నింటిలోనూ ర్యాగింగ్ జరపటం నేరం. ఒక విద్యార్థికి ర్యాగింగ్ ద్వారా అవమానం చేసి అతన్ని బాధించడం జరిగితే 6 నెలల వరకు జైలు శిక్ష 1000 రూపాయల వరకు జరిమానా విధింపబడుతుంది. ర్యాగింగ్ సందర్భంలో మరణించటం జరిగిన లేదా ఆ విద్యార్థి ఆత్మహత్యకు లోనైనా నేరస్తునికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష మరియు 50,000 రూపాయలవరకు జరిమానా విధింపబడతాయి. యు.జి.సి ర్యాగింగ్ బాధితులకు సహాయం చేయడానికి 12 భాషలలో 1800-180-5522 యాంటీ ర్యాగింగ్ టోల్-ఫ్రీ "హెల్ప్‌లైన్"ని ఏర్పాటు చేసింది. ఇంకా యాంటీ ర్యాగింగ్ వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేసింది. ఇందులో ఫిర్యాదులు చేయొచ్చు. పరిష్కార స్థితిని రియల్ టైంలో తెలుసుకోవచ్చు.

ర్యాగింగ్ నిరోధానికి కళాశాలలు, ప్రత్యేక బాధ్యత వహించాలి. కళాశాలలో చేరే సమయంలో అండర్ టేకింగ్ తీసుకోవాలి. సీనియర్‌లు, జూనియర్‌లు కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వారికి విడివిడిగా హాస్టల్ వసతి కల్పించాలి. ర్యాగింగ్ ఎంత పెద్ద నేరమో అవగాహన కలిగించాలి. విద్యాలయాలలో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కేంద్రాలు, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏవిధమైన ఒత్తిడికి గురికాకుండా చురుకుగా పనిచేసి సత్వర నిర్ణయాలు తీసుకోవాలి. ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఉంచాలి. కొన్ని సినిమాలు, వెబ్ సీరియళ్లను నిషేధించాలి. యువత విచ్చలివిడితనాన్ని విడిచిపెట్టాలి. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు ర్యాగింగ్ ఎంత నేరమో తెలియజేయాలి. దోషులకు కఠిన శిక్షలు వేయాలి. వీరి పేర్లు, వారికి పడ్డ శిక్షలు ప్రతీ కాలేజీ నోటీసు బోర్డులో ఉండేటట్లు చూడాలి. ర్యాగింగ్ గురించి ఉన్నత పాఠశాల స్థాయిలో పాఠాలుగా చేర్చాలి. ర్యాగింగ్‌ను అరికట్టాల్సిన ప్రాథమిక బాధ్యత విద్యా సంస్థలపైనే ఉంటుంది. వాటిని నియంత్రించడంలో మీడియా మరియు పౌర సమాజం చురుకుగా పాల్గొనవలసిన అవసరం ఉంది.

# ఆన్ లైన్ ఉన్నా... 'ప్రజాపాలన' 'లైన్ల'లో నిల్చోవాల్సిందేనా?

-ఫిరోజ్ ఖాన్,
9640466464

■ గ్రామసభలు నిర్వహించి ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ■ జనం పనులన్నీ విడిచిపెట్టి సభలంటూ పరుగులు తీయాల్సిందేనా? ■ ప్రజలను ఇబ్బంది పెట్టి 'పార్టీ' కోసం ప్రచారాలా? ■ సిక్స్ గ్యారెంటీస్ కు అర్హుల ఎంపిక ప్రహసనంగా మారనుందా? ■ సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్ లను పట్టించుకుంటారా?

ప్రజాపాలన పేరుతో డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల వద్దకు వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రతి రోజు ఉదయం ఒక గ్రామంలో 8-12 గంటల వరకు, మధ్యాహ్నం మరో గ్రామంలో 2-6 గంటల వరకు గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నది. అక్కడే ఆరు గ్యారెంటీల అమలుకు దరఖాస్తులను స్వీకరించి, అర్హులను ఎంపిక చేస్తామని వెల్లడించింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీళ్లు, నీడ సౌకర్యాలు కల్పిస్తామని, రద్దీని కంట్రోల్ చేయడానికి, తొక్కిసలాట జరగకుండా ఉండడానికి పోలీసులు ఉంటారని చెప్పింది. ప్రపంచమంతా ఆన్ లైన్ మయం అయ్యాక.... ప్రజలను గంటల తరబడి లైన్లలో నిల్చోబెట్టి దరఖాస్తులను స్వీకరించాల్సిన అవసరం ఎందుకొస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది.ఆధార్ అప్ డేట్ ను అనధికారికంగా తప్పనిసరి చేయడంతో ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. ఒకరోజు టోకెన్ తీసుకోవడానికి, వారిచ్చిన తేదీ ప్రకారం వాటిని అప్ డేట్ చేసుకోవడానికి రెండు రోజుల పాటు గంటల తరబడి లైన్లలో నిల్చుంటున్నారు. రేషన్ కార్డు ను కూడా అప్ డేట్ చేసుకోవాలని చెప్పడంతో అక్కడ కూడా అదే సమస్య ఎదురవుతున్నది. ప్రజలు రోజుల తరబడి పనులన్నీ విడిచిపెట్టి వీటి వెనకాలే తిరగాల్సి వస్తున్నది. ఇప్పుడు సిక్స్ గ్యారెంటీస్ కు అర్హుల ఎంపిక పేరుతో ప్రభుత్వం మళ్లీ గ్రామసభలంటూ తేదీలు ఫిక్స్ చేయడం, గంటల తరబడి నిల్చునేలా చేయడం ప్రజలకు ఇబ్బందే. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండదని ఓ వైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా... 'కాంగ్రెస్' మార్క్ కనిపించేందుకే 'ప్రజాపాలన'




నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతున్నది. అర్హులను ఎంపిక చేసేటప్పుడు గ్రామ, మండల, జిల్లా పార్టీ నాయకులు అక్కడే ఉండేలా ఇప్పటికే గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. దీంతో పార్టీకి మైలేజ్ వస్తుందని ప్రభుత్వ పెద్దలు భావించినా.. ఇక్కడే ప్రజలకు అసలు సమస్య ఎదురయ్యే అవకాశమున్నది. సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్ ను ఆహ్వానించాలని చెప్పినా... 'పార్టీ మార్క్' కోసం వారి సూచనలు పరిగణనలోకి తీసుకోకపోయే ప్రమాదమున్నది. దీంతో కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు అధికారులపై పెత్తనం చెలాయించే అవకాశమూ కనిపిస్తున్నది. తద్వారా అర్హుల ఎంపికలో అక్రమాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. 64 స్థానాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారు. కానీ అదే సమయంలో 39 స్థానాలతో బీఆర్ఎస్, 8 స్థానాలతో బీజేపీ, 7 స్థానాల్లో ఎంఐఎం గెలుపొందాయి. దీంతో సభలో ప్రతిపక్షం కూడా బలంగానే కనిపిస్తున్నది. ఇలాంటి సమయంలో పార్టీకి మైలేజీ తీసుకురావడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుట్ర జరుగుతున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట ఓడిపోయిన అభ్యర్థులకు, పార్టీ నేతలకు ప్రాధాన్యత ఇస్తామని ఇప్పటికే పార్టీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దీంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కాకుండా పార్టీకి పెత్తనం ఇచ్చినట్లవుతుంది. దీంతో ప్రజల నిర్ణయాన్ని ప్రభుత్వమే ప్రశ్నించినట్లవుతుంది. ప్రభుత్వ ఉద్దేశ్యాలు మంచివైతే పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికను ఎలాంటి డెడ్ లైన్ లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలి. పార్టీలతో సంబంధం లేకుండా, పక్షపాతంగా వ్యవహరించకుండా అర్హులను ఎంపిక చేయాలి. పార్టీ నేతలకు ప్రాధాన్యత నివ్వడం తప్పు కాకపోయినా.. ప్రతిపక్షం పేరుతో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేల సూచనలను పట్టించుకోకపోతే... ప్రజల ఎంపికను ప్రభుత్వం ప్రశ్నించినట్లే.

# దక్షిణాదిలో తీవ్ర వ్యతిరేకత... ఉత్తరాదిలో పొత్తులతో పాలన...


- వి.వి.వెంకటేశ్వరరావు,
63008 66637.

■ దిక్కుతోచని స్థితిలో జాతీయ పార్టీ బీజేపీ...! ■ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో తగ్గనున్న కమలం మెజార్టీ...? ■ దక్షిణ భారతావనిలో సీట్లు సాధనకే పడిగాపులు ■ విధాన పర వ్యతిరేకతను మూటగట్టుకోవటమే కారణం ■ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు సహకారం

సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయపార్టీలు తమ భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. జాతీయ స్థాయిలోని పార్టీలు మొదలుకొని... ప్రాంతీయ పార్టీలు కూడా 2024 ఎన్నికలపై గంపెడు ఆశలు పెట్టుకొని ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. గత 10 ఏళ్లుగా దేశంలోని ఎన్నికల సరళిని పరిశీలిస్తే ఎన్నో ఆశక్తికరమైన అంశాలు మనకు కనిపిస్తాయి. దేశంలోని మొత్తం 31 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేవలం నాలుగు రాష్ట్రాలలో మాత్రమే తగిన పూర్తి మెజార్టీని సాధించి అధికారంలో ఉంది. దేశంలో మరో 10 రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో పొత్తుపెట్టుకొని అధికార భాగస్వామి కావడాన్ని ఇక్కడ మనం గమనించాల్సిన విషయం. బీజేపీ ప్రాంతీయపార్టీలతో జతకట్టిన రాష్ట్రాలను పరిశీలిస్తే... అరుణాచల్ ప్రదేశ్‌లో స్థానిక ఎన్‌పీపీతో పొత్తుపెట్టుకుంది. అస్సాంలో అస్సాం గణపరిషత్, యూపీ పీ, బీపీఎఫ్ పార్టీలను ఆసరా చేసుకొని అధికారంలో ఉంది. గోవా, హర్యానా, మహారాష్ట్ర, నాగాలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, త్రిపుర, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలలో పూర్తి మెజార్టీ లేకపోవడంతోనే స్థానిక ప్రాంతీయ పార్టీలతో పొత్తుపెట్టుకోవాల్సి వచ్చింది.

లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉండగా, బీజేపీ 2019లో 300 లోక్‌సభ సీట్లను గెలుచుకొని సరికొత్త రికార్డును నెలకొల్పడంతో పాటు తాను ఏది చేసినా అది చట్టమే అన్న చందాన వ్యవహారం నడుస్తోంది. అయితే ఇక్కడ మనం బీజేపీని జాతీయపార్టీగా చూస్తున్న నేపథ్యంలో పూర్తి మెజార్టీతో అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్యను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఒక జాతీయపార్టీ కేంద్రంలో 300 సీట్లను సాధించి, రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీలతో పొత్తు పెట్టుకోవడం చూస్తుంటే... పార్టీ బలాబలాలు ఏమేరకు ఉన్నాయో స్పష్టమవుతుంది. కేంద్రంలో రెండుసార్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాషాయదళం చేపట్టిన సంస్కరణల్లో పలు దేశ చరిత్రమే మార్చివేసే విధంగా ఉంటే... మరికొన్ని మాత్రం తీవ్ర విమర్శలకు దారితీసే విధంగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. తనకు నచ్చిన రాష్ట్రాలతో పొత్తు లేకపోయినా సరే... విధానల పరంగా వ్యతిరేకతను మూటగట్టుకుంటోందన్నది వాస్తవం అవునో కాదో పార్టీ పెద్దలు ఒక్కసారి పరిశీలించాలించుకోవాల్సి ఉంది.

ఇక దక్షిణాధి రాష్ట్రాలలో బీజేపీ బలాబలాలు చూస్తే... ఎక్కడా అధికారంలోకి వచ్చేంత మెజార్టీ ఆపార్టీకి లభించే అవకాశాలు కనిపించడం లేదు. కర్ణాటక రాష్ట్రంలో మాత్రమే బీజేపీ అధికారంలో ఉన్నా మిగిలిన నాలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడులో బీజేపీ 15 లోపు సీట్లను సాధించడమే తప్ప అంతకు మించి అధికారంలోకి వచ్చేంత మెజార్టీ లభించే అవకాశాలు దాదాపుగా లేవనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక వేళ దక్షిణాధి రాష్ట్రాలలో 15కు పైగా సీట్లకు పైగా వచ్చే రాష్ట్రాలను పరిశీలిస్తే... కేవలం తెలంగాణలో మాత్రమే సాధ్యమయ్యే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014లో తెలుగుదేశంపార్టీలో పొతు పెట్టు కోవడంతో కేవలం 4 సీట్లను గెలుచుకొని... వారిలో ఇద్దరు చంద్రబాబు కేబినేట్‌లో మంత్రులుగా పనిచేశారు. ఆ తరువాత 2019లో ఏపీలో ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ కనీసం ఒక్కటంటే ఒక్కసీటు కూడా గెలుచుకోలేకపోయింది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బీజేపీ బలమెంతుందో ఆపార్టీ నేతలకే బాగా తెలుసు... ప్రస్తుతం కర్ణాటకలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి తగిన మెజార్టీ రాకపోవచ్చని పలు మీడియా సంస్థలు నిర్వహించిన సర్వే నివేదికలు వెల్లడిస్తున్నాయి. కర్ణాటకలో 2023 ఎన్నికల్లో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదన్న సంకేతాలు వెలువడటంతో బీజేపీ తన పావులు కదపడానికి ప్రయత్నాలు ప్రారంభించింది.




ఇప్పటికే దేశంలోని 10 రాష్ట్రాలలో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చినట్లే కర్ణాటకలోనూ అదే తరహా ప్లాన్ అమలు చేయడానికి కూడా పార్టీ సిద్ధమవుతున్నట్లు ఢిల్లీ వర్గా లు వెల్లడిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాల ద్వయం ఏది చెబితే అదే ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలు జరుగుతోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ తన బలాన్ని పుంజుకోవడానికి చేస్తున్న ప్రయాత్నాలన్నీ ఆశించిన విధంగా ఫలితాలు ఇవ్వడం లేదనే చెప్పాలి. ప్రస్తుతం పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఒక వర్గంతోనే టచ్‌లో ఉంటున్నారనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. దీనిని చక్కదిద్దుకోవడంలో వీర్రాజు పూర్తిగా విఫలమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది.

కేంద్రంలో తమపార్టీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తగిన రీతిలో స్పందించకపోవడంతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ పనితీరుపై కేంద్రానికి చెప్పాల్సిన అంశాలను కూడా పక్కకు పెట్టడంతో ఒకానొక దశలో ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ ప్రభుత్వానికి సరెండర్ అయ్యారన్న విమర్శలను సొంత పార్టీవారు చేయడం గమనార్హం. 2024 ఎన్నికల్లో బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనతో పొత్తు పెట్టుకుంటేనే ఏమైనా కొన్ని ఎమ్మెల్యే సీట్లు గెలుచుకునే వీలుంటుంది. లేదంటే... ఒక చెప్పాల్సిన పనే లేదు.... 2019 ఎన్నికల ఫలితాలే పునరుత్తానం అవ్వడం ఖాయం. ఒక తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ముందు నుండీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండంతో పాటు పార్టీ చీఫ్ బండి సంజయ్ ప్రభుత్వ విధానాలపై ఎప్పటికప్పుడు విమర్శలను ఎక్కుపెట్టడం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రానికి లేఖల ద్వారా... తగిన సాక్ష్యాధారాలతో తెలియజేయడంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర సమితి ( భారత రాష్ట్రసమితి)కి బీజేపీకి పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందన్న చందాన పరిస్థితి ఉంది. అయితే ఇరుపార్టీల మధ్య పలు అంశాలలో లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయనే విమర్శలు లేకపోలేదు. 2024లో తెలంగాణాలో ఎన్నికలు నిర్వహిస్తే... తెరాసా... (బరాసా..) బీజేపీ.... కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ త్రిముఖ పోటీ తప్పదని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితులు ఆవిధంగా ఉన్నాయి. ఒకవేళ కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ అధికారాన్ని చేజార్చుకొని... కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినట్లయితే ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంలో తప్పక కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక కేరళ, తమిళానాడు రాష్ట్రాలలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంటుంది. తమిళనాడులో డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వంపై ఇప్పటి వరకూ ప్రజల నుండే కాదు... ప్రతిపక్షం నుండి కూడా ఒక్కటంటే ఒక్కటి విమర్శ చేయకపోవడాన్ని గమనిస్తే... వచ్చే ఎన్నికల్లో కూడా అక్కడ స్టాలిన్ నేతృత్వంలోని పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమనే చెప్పాలి. ఇక కేరళ రాష్ట్రానికి వచ్చే అక్కడ కమ్యూనిస్టుల ప్రభావంతో ఎవరి పప్పులు అంతగా ఉడకవు అనేది వాస్తవం. కేరళ రాష్ట్రంలో ఎప్పుడూ ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుంది. దీంతో మరోపార్టీకి అక్కడ అవకాశం వచ్చేందుకు ఎలాంటి ఆస్కారం కనిపించడం లేదనే చెప్పాలి. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ ఏదైనా పావులు కదిపితే... ఓటర్లు మాత్రం అందుకు వ్యతిరేకంగా ఓటు వేస్తారన్నది నిజం. ఈ పరిస్థితుల్లో భారతీయ జనతాపార్టీ దక్షిణాధి రాష్ట్రాలలో అధికారంలోకి రావడం అనేది ఒక కలగానే మిగిలిపోతుందని రాజకీయవిశ్లేషకులు తేల్చి చెబుతున్నారు. అయితే ఏపీలో పొత్తు పెట్టుకుంటే... తెలంగాణాలో మరింత కష్టపడితో సీట్ల సంఖ్య పెరగడం మాత్రం ఖాయమని, కర్ణాటకలో జరగనున్న ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీగా నిలబడటం ఖాయమనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ అంచనాలను పార్టీ పరిగణలోకి తీసుకుంటుందా...? లేకపోతే కప్పదాటు వ్యవహారంగా భావిస్తుందా...? అనేది బీజేపీ నేతలకే వదిలేయాల్సిన విషయం.

దేశ వ్యాప్తంగా నెలకొని ఉన్న తాజా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే... 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కేంద్రంలో ఇప్పుడున్న 300 సీట్లకు తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాధిలో పార్టీకి పూర్తిగా ప్రాతినిధ్యం లేకపోవడంతో పాటు ఉత్తరాధి రాష్ట్రాలలో కేవలం గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో పాటు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న కర్ణాటక రాష్ట్రంలోనే బీజేపీ ఎటువంటి పొత్తు లేకుండా అధికారంలో కొనసాగుతోంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఒకవేళ ఇప్పుడు తారుమారైతే... దాని ప్రభావం ఉత్తరాధి రాష్ట్రాలపైనా పడే అవకాశాలున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే కేంద్రంలో బీజేపీ ప్రతిపక్షపార్టీకి సంబంధించిన అనేక అంశాలలో అనుసరిస్తున్న విధానాలు కూడా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించడం ద్వారా అక్కడ జరుగుతున్న అభివృద్ధితో దేశవ్యాప్తంగా బీజేపీకి అనుకూలంగా గాలి వీస్తుందనే భావన తప్పిదం అవుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ తరువాతే పరిస్థితులను అంచనా వేయాల్సి ఉంటుంది. ఇక పొత్తుతో అధికాంలో ఉన్న మరో 10 రాష్ట్రాలలో ప్రస్తుత పరిస్థితులు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయా..? లేదా..? అనే విషయంలో పార్టీ అధిష్టానం పూర్తిగా అధ్యయం చేయాల్సి ఉంది. ఇప్పటికప్పుడు ఎన్నికలు వస్తే మాత్రం బీజేపీకి కేంద్రంలో మెజార్టీ తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయని, ఈ ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేయడం కంటే... ప్రజల్లోకి తీసుకు వెళ్లడం... పార్టీ మతతత్వపార్టీ కాదని నిరూపించుకోవాల్సిన అవసకం కూడా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా మైనార్టీలకు సంబంధించిన ఓటర్లు మాత్రం బీజేపీ పేరెత్తితేనే ఆందోళనకు గురవుతున్నారని తెలుస్తోంది. ఏది ఏమైనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇకపై ఆచితూచి అడుగులు వేస్తేనే... పార్టీ తిరిగి పూర్తి మెజార్టీని సాధిస్తుందేమో కానీ... ఇప్పుడున్న పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తే మాత్రం మెజార్టీ తగ్గుతుందనేది వాస్తవం. ఒక్కొక్కసారి వాస్తవాలు జీర్ణించుకోవడం ఎంతో కష్టం... కానీ ఒక్క అడుగు వెనక్కి వేసి... ఆలోచిస్తే... భవిష్యత్తుమాత్రం ఎంతో ఉజ్వలంగా ఉంటుంది... అది కేవలం రాజకీయపార్టీలకు మాత్రమే కాదు...

# రాజ్యాంగ రక్షకులే రాజ్యాంగ భక్షకు లౌతున్నారు

" కంచే చేనుమేసిన చందంగా " " ఆవు చేలోమేస్తే దూడ గట్టున మేస్తుందా " అన్న చందంగా ఉంది నిన్నే ఏపీ హైకోర్టు ప్రాంగణములో సాక్షాత్తు జడ్జీలే వచ్చి క్రిస్టమస్ వేడుకలు చెయ్యటం . కులమత , తనమన , జాతి లింగభేదం లేకుండా తమ డ్యూటీ చేస్తామని ప్రమాణం చేసిన హైకోర్టు జడ్జీలు ఈవిధంగా , ఒక మతసంభందమైన కార్యక్రమం చెయ్యటం ఖచ్చితంగా రాజ్యాంగవిరుద్ధం. మతం వ్యక్తిగతం . దేవుడూ భక్తి కూడా వ్యక్తిగతంగానే ఉంచుకోవాలి. ప్రభుత్వపరంగా ప్రజాధనంతో , అధికారకంగా మతపరమైన కార్యక్రమాలు ప్రభుత్వ కార్యలయాలలో చెయ్యరాదు. లౌకికవాదం ఒక్క ప్రథమ ఆశయం అదే ! సెక్యులరిజం అనేపదాన్ని 1840 లో మొదటిసారిగా బ్రిటన్ నాస్తికుడు హోలీయాక్స్ ప్రతిపాదించాడు. ఆపదం అర్థం మతరహితం .

ప్రభుత్వపరంగా చేసె కార్యక్రమాలు అన్నీకూడా మతరహితంగా ఉండాలన్నదే ఆపదం అర్థం. ముఖ్యముగా మనదేశంలొ భిన్నమతాలు , భిన్న సంస్కృతులు , భిన్న ఆచారాలు ఉన్నాయి కనుక మనపాలన ఏమతాన్నిప్రోత్సహించేవిధంగా లెకుండా ఇలాఉంటే సమంజసంగా ఉంటుంది అని , రాజ్యంగములో సెక్యులరిజం అనేమాటను చేర్చుకున్నాము .

మరి అలా ఉంటున్నారా ! సెక్యులరిజం అంటే అన్నిమతాలను సమానంగా చూడటమే అని ఒక తప్పుడు అర్థాన్ని సృష్టించాడు సర్వేపల్లి రాధాకృష్ణన్. మనవాళ్లు అందరు ఆతప్పుడు అర్థాన్ని సమర్ధించేవిధంగా ప్రవర్తిస్తున్నారు . అది తప్పు . రాజ్యాంగ విలువలను రక్షించవలసినవారు ముఖ్యముగా న్యాయమూర్తులే. వారే ఈవిధంగా హైకోర్టు ప్రాంగణములో యేసు భజనచెయ్యటం విచారకరం. మీకు భక్తి ఉంటె ఇంటిదగ్గర చేసుకుని రండి.

అంతేకాదు ఈమధ్య నూతన పార్లమెంటు భవనము ప్రారంభొత్సవ సమయంలొ బేతాళ మాంత్రికులను తీసుకొచ్చి , ప్రధాని వారికి సాష్టాంగపడటం ప్రజలకు ఏరకమైన సంకేతాలు ఇచ్చినట్లు ? పాలకులు ఎదైనా తప్పుచేస్తే మందలించవలసిన న్యాయమూర్తులు ఇలా చేస్తే ....రేపు ప్రభుత్వము రాజ్యాంగవిరుద్దంగా చేస్తే ఎలా మందలిస్తారు ?

అందుకె " కంచే చేనుమేస్తే " " ఆవు చేలోమేస్తే దూడ గట్టున మేస్తుందా " అనాల్సి వస్తుంది.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ఫారెక్స్ ట్రేడింగ్‌కు ఆర్బీఐ అడ్డుకట్ట

చట్ట విరుద్ధ ఫారెక్స్ ట్రేడింగ్కు అడ్డుకట్ట వేసేందుకు ఆర్బీఐ అడుగులేస్తున్నది. అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్లో బ్యాం కింగ్ చానెళ్లను దుర్వినియోగం చేయకుండా కఠిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకోసం బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ అధికారులుతో సంప్రదిం పులు జరిపింది. ఫారెక్స్ ట్రేడింగ్ విషయమై ప్రజల్లో భారీ స్థాయిలో అవగాహన కల్పించడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్ని వాటాదారులకు ఆర్బీఐ లేఖ రాసింది. ఈ విషయమై చట్ట విరుద్ధ ఫారెక్స్ ట్రేడింగ్ లావాదేవీలకు పాల్పడిన ప్లాట్ ఫామ్స్, వెబ్ సైట్లతోపాటు 75 సంస్థలపై హెచ్చరికలు జారీ చేసింది ఆర్బీఐ. ఈ ఏడాది ప్రారంభంలో చట్ట విరుద్ధంగా ఫారెక్స్ ట్రేడింగ్ జరిపిన ఇద్దరు వ్యాపార వేత్తలను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈడీ దర్యాప్తులో సదరు వ్యాపారులు కోల్కతా కేంద్రంగా 180 బ్యాంకు ఖాతాలతో లావాదేవీలు జరిపినట్లు తేలింది. దీంతో ఆయా ఖాతాల్లో రూ. 120 కోట్ల నిధులు జప్తు చేసింది. పలు యాప్సోపాటు అనధికారిక ప్లాట్ఫామ్స్ జరిపే ఫారెక్స్ ట్రేడింగ్, లావాదేవీలపై మరింత సునిశితంగా తనిఖీ చేయాలని బ్యాంకులకు ఆర్బీఐ వర్గాలు ఆదేశాలిచ్చినట్లు సమాచారం. తమ ఖాతాదారులంతా కేవైసీ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. సోషల్ మీడియా, సెర్చింజన్లు, గేమింగ్ యాప్స్, ఇతర ప్లాట్-ఫామ్స్ నుంచి వెలువడుతున్న తప్పుదారి పట్టించే ప్రకటనలను ఆర్బీఐ గుర్తించింది. అనధికారిక ప్లాట్ఫామ్స్లో ఫారెక్స్ లావాదేవీలు నిర్వహిస్తున్న కొన్ని సంస్థలు.

## నికాన్ వెడ్డింగ్ ఫిల్మ్ అవార్డ్స్ సీజన్ 3




న్యూఢిల్లీ, డిసెంబర్ 2023: నికాన్ కార్పొరేషన్ యొక్క 100% అనుబంధ సంస్థ అయిన నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వివాహ సినిమాటోగ్రాఫర్లు/వీడియోగ్రాఫర్ల అత్యుత్తమ ప్రతిభను చాటుకునేందుకు వార్షిక డిజిటల్ కాంటెస్ట్ ఫ్లాగ్షిప్ వెడ్డింగ్ ఫిల్మ్ అవార్డ్స్ యొక్క మూడవ ఎడిషన్ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. పోటీ వారి పాల్గొనేవారి ప్రతిభను ప్రదర్శించడానికి మరియు పరిశ్రమ-వ్యాప్త గుర్తింపు పొందేందుకు ఒక వేదికను అందిస్తుంది. డిసెంబర్ 1 నుండి ప్రారంభమైన ఒకటిన్నర నెలల నిడివి గల పోటీ జనవరి 15, 2024 వరకు కొనసాగుతుంది, ప్రొఫెషనల్ మరియు ఔత్సాహిక వెడ్డింగ్ వీడియో గ్రాఫర్ల కోసం బ్రాండ్గా నికాన్ని స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది.'క్యాండిడ్లీ యువర్స్' అనే నేపథ్యంతో, వెడ్డింగ్ ఫిల్మ్ అవార్డ్స్ 2023 అనేది ప్రొఫెషనల్ సినిమాటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రఫీ ఔత్సాహికులు వారి సృజనాత్మకత మరియు దృశ్యమాన కథన నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ప్రోత్సహించడం. పాల్గొనేవారు 6 లక్షల విలువైన అద్భుతమైన బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంది.

నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ మాట్లాడుతూ, భారతదేశంలోని అసాధారణమైన ఫోటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్లతో ప్రతిధ్వనించే బ్రాండ్గా నికాన్ నిలుస్తుంది. రెండు మునుపటి ఎడిషన్ల అద్భుతమైన విజయంతో, వెడ్డింగ్ ఫిల్మ్ అవార్డ్స్ యొక్క మూడవ ఎడిషన్ను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము-ఒక ప్రముఖ పోటీ.. వివాహాలలోని సారాంశాన్ని నైపుణ్యంగా పొందుపరిచే వీడియోగ్రాఫర్ల విశేషమైన ప్రయత్నాలను గుర్తించి, గౌరవించటానికి మేము ఎదురుచూస్తున్నాము. సొంత దృక్పథం. ఈ ప్లాట్ఫారమ్ భారతదేశం యొక్క ఉద్వేగభరితమైన వీడియోగ్రఫీ కమ్యూనిటీని ఏకం చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా వీడియోగ్రాఫర్లలో నెట్వర్క్ను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది, నికాన్ కెమెరాలను వారి కథా మాధ్యమంగా ఉపయోగించి వారి కళాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వారిని ప్రేరేపిస్తుంది. వెడ్డింగ్ ఫిల్మ్ అవార్డ్స్ ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి, సినిమాటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్లు కొత్త క్షితిజాలను అన్వేషించడానికి మరియు వారి ప్రేమ మరియు శాశ్వతమైన బంధానికి సంబంధించిన వారి ప్రత్యేక వివరణలను అత్యంత కళాత్మకంగా మరియు సౌందర్యంగా ఆహ్లాదకరంగా వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తాయన్నారు.పోటీకి సంబంధించిన జ్యూరీలో నికాన్ క్రియేటర్లు ఉన్నారు, వీరు పరిశ్రమలోని అగ్ర ప్రొఫెషనల్ వెడ్డింగ్ సినిమాటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్లు, అవార్డు గెలుచుకున్న సినిమాటోగ్రాఫర్ రిగ్ బిస్వాస్, శ్రీమతి సిమ్రాన్ కౌర్, ఐ డోంట్ సే చీజ్ సహ వ్యవస్థాపకులు మరియు వెడ్డింగ్ నామా సహ వ్యవస్థాపకుడు. . ఆకాష్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

## 2023లో మార్కెట్లోకి వచ్చిన బెస్ట్ ఫోన్లు

న్యూఢిల్లీ : దేశంలో 5జీ నెట్వర్క్ అందుబాటులోకి రావడంతో ఈ ఏడాది మార్కెట్లో స్మార్ట్ ఫోన్ల తయారీ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. సరికొత్త ఫీచర్లతో వినియోగదారుని ఆకట్టుకోవడానికి ప్రయత్నించాయి. బడ్జెట్ ఫోన్లతో పాటు ప్రీమియం సెగ్మెంట్లోనూ మంచి మంచి ఫోన్లను కంపెనీలు విడుదల చేశాయి. ఎంఐ, రియల్మీ, మోటో తదితర కంపెనీలు బడ్జెట్ ఫోన్లతో మార్కెట్ను ముంచెత్తగా, ప్రీమియం సెగ్మెంట్లో యాపిల్, శాంసంగ్, వన్ ప్లస్ కొత్త మోడల్ ఫోన్లను తీసుకువచ్చాయి. దాదాపు అన్ని కంపెనీలు మిడ్ రేంజ్ ఫోన్లను రిలీజ్ చేశాయి. ఫోన్ ఖరీదుకు మించిన సదుపాయాలతో ఆకట్టుకున్నాయి. 5జీ, మెరుగైన బ్యాటరీ సామర్థ్యం, కెమెరా, డిస్ప్లే విషయంలో ఫోన్లను అత్యాధునికంగా తీర్చిదిద్దాయి. ఈ ఏడాదిలో వినియోగదారులు ఆదరించిన ఫోన్ల వివరాలు..

వన్ ప్లస్ నార్డ్ 3 (5జీ): రూ. 30 వేల లోపు ఖరీదుతో 5జీ. ఆక్సిజన్ ఓఎస్, 50 ఎంపీ కెమెరా తదితర ఫీచర్లతో అందుబాటులోకి వచ్చింది.

మోటో ఎడ్జ్ 40: 3డీ కర్వ్డ్ డిజైన్తో పీఓఎల్ఈడీ డిస్ప్లే, 144 రిఫ్రెష్ రేటు, 92.7 శాతం స్క్రీన్ టు బాడీ రేషియో వంటి ఫీచర్లు ఈ ఫోన్ ప్రత్యేకత.

పోకో ఎఫ్5: లిక్విడ్ కూల్ టెక్నాలజీ 2.0, యాడ్ ఫ్రీ ఎంఐయూఐ ఇంటర్ఫేస్, స్నాప్డ్రాగన్ 7 జనరేషన్ 2 ప్రాసెసర్ తదితర అత్యాధునిక ఫీచర్లు దీని సొంతం.

శాంసంగ్ ఎఫ్ 54: తక్కువ ధరలో మెరుగైన సదుపాయాలతో వచ్చిన ఫోన్ శాంసంగ్ ఎఫ్ 54. ఇందులో 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, 108 ఎంపీ కెమెరాతో ఈ ఫోన్ వినియోగదారులను ఆకట్టుకుంది.

రెడ్మీ నోట్ 12ప్రో (5జీ): 200 ఎంపీ కెమెరా, 120 ఫాస్ట్ చార్జింగ్తో మార్కెట్లోకి వచ్చిన ఈ ఫోన్ ధర రూ. 20 వేల లోపే..

ఐకూ నియో 7: స్మార్ట్ఫోన్ గేమర్ల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన ఫోన్ ఇది.. 6.78 అంగుళాల అమోలెడ్ డిస్ప్లే, 64 ఎంపీ కెమెరా, స్నాప్డ్రాగన్ 8 జనరేషన్ 1 ప్రాసెసర్ సదుపాయాలు ఉన్న ఈ ఫోన్ ఖరీదు రూ. 30 వేల లోపే ఉండడం విశేషం.

వన్ప్లస్ 11ఆర్ (5జీ): కర్వ్డ్ డిస్ప్లే, స్నాప్డ్రాగన్ 8 1 జనరేషన్, 50ఎంపీ కెమెరా, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, సూపర్ ఫ్లూయిడ్ అమోలెడ్ డిస్ప్లే ఫీచర్లు ఈ ఫోన్కు ప్రధాన ఆకర్షణ.

లావా అగ్ని 2 (5జీ): రూ. 20 వేల లోపు ఖరీదుతో దేశీయంగా తయారైన 5జీ ఫోన్ అగ్ని 2.. ఇందులో 6.78 అమోలెడ్ కర్వ్డ్ డిస్ప్లే, 120 రిఫ్రెష్ రేటు, 66 ఫాస్ట్ చార్జింగ్ తదితర ఫీచర్లు ఉన్నాయి.

నథింగ్ 2: 50 50 ఎంపీ కెమెరాలు, స్నాప్డ్రాగన్ 8 జనరేషన్ 1 ప్రాసెసర్తో ప్రీమియం ఫీల్ ఉన్న మీడియం రేంజ్ ఫోన్ ఇది.

ఆనర్ 90: 200 ఎంపీ కెమెరా, 50 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 1.5కె స్క్రీన్, క్వాల్కామ్ స్నాప్డ్రాగన్ 7 జనరేషన్ 1 ప్రాసెసర్ ఫీచర్లతో ఈ ఫోన్ మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది.

ప్రీమియం సెగ్మెంట్లో ఐఫోన్ 15, 15 ప్రో మ్యాక్స్, వన్ప్లస్ తొలి ఫోల్డబుల్ ఫోన్ ఓపెన్, పిక్సెల్ 8ప్రో, ఒప్పో ఎన్ 3 ఫ్లిప్, శాంసంగ్ జడ్ ఫోల్డ్ 5, ఫ్లిప్ 5, శాంసంగ్ ఎస్23 అల్ట్రా, ఎస్23, వన్ప్లస్ 115జీ ఫోన్లు వినియోగదారుల ఆదరణ పొందాయి.

## వివాంటా ఇండస్ట్రీస్ లిమిటెడ్ - బీఎస్ఈ - 541735 కాన్సెప్ట్




అహ్మదాబాద్ నగరానికి చెందిన వివాంటా ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బీఎస్ఈ - 541735) కాన్సెప్ట్ నుంచి అమలు వరకు ప్రాజెక్టులకు కన్సల్టెన్సీ, టర్న్ కీ సొల్యూషన్స్ అందిస్తోంది. డ్రోన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఏఐ అండ్ రోబోటిక్స్, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ వంటి కొత్త విభాగాల్లోకి కంపెనీ అడుగుపెడుతోంది. కంపెనీ ఇప్పటికే డ్రోన్, ఈవీ వ్యాపారంపై పనిన ప్రారంభించింది. రాబోయే కాలంలో దీనిని పెద్దది చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2023 సెప్టెంబర్లో వివాంటా డ్రోన్ రీసెర్చ్ సెంటర్ టాంజానియా లిమిటెడ్ (వీడీఆర్ సీటీఎల్)తో ప్రాథమిక ఎంవోయూ కుదుర్చుకుంది. అసెంబ్లీ లైన్ ఏర్పాటుతో పాటు డ్రోన్ల ఆర్ అండ్ డీ కోసం వీడీఆర్ సీటీఎల్ లో 50 శాతం వాటాను వివాంటా ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొనుగోలు చేయనుంది. ఆఫ్రికా ఖండం నుంచి గణనీయమైన వ్యాపార అవకాశాన్ని కంపెనీ ఆశిస్తోంది. ప్రాజెక్టును వేగవంతం చేయాలని చూస్తుంది. 2023 ఏప్రిల్ లో, ఎలక్ట్రిక్ వెహికల్ ఆర్గనైజేషన్ సెంటర్ నార్త్ అమెరికా కార్పొరేషన్ (ఇవోసిఎన్ఎ) నుంచి విద్యుత్ వాహనాల ఛార్జింగ్, తయారీ యూనిట్ను స్థాపించడానికి కంపెనీ 5 మిలియన్ డాలర్ల వర్క్ ఆర్డర్ పొందింది. 18-24 నెలల్లో ప్లాంటును ఏర్పాటుచేయాలని, ఆర్డర్ వచ్చిన తేదీ నుంచి 6-12 నెలల్లో సాఫ్ట్ వేర్ అవసరమని కంపెనీ భావిస్తోంది. వెహికల్-టు-గ్రిడ్, వెహికల్-టు-బిల్డింగ్, వెహికల్-టు-లోడ్ సామర్థ్యాలను కలిగి ఉన్న విద్యుత్ వాహన టెక్నాలజీలను వాణిజ్యీకరించడానికి, సాంకేతికతలను ధృవీకరించడం ద్వారా, ఇంకా అలాంటి సాంకేతికతల వాణిజ్య సాధ్యాసాధ్యాలను ప్రదర్శించడం కోసం ఆర్డర్ ఉంది. ఈ ప్రాజెక్టును స్థాపించిన తర్వాత సుమారు 10 మిలియన్ డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ విలువైన అమ్మకాలను చేరుకోవాలని కంపెనీ భావిస్తోంది.

## ఇండస్ యాప్‌లో వర్క్ కొత్త ఊపు

అద్భుతమైన నూతన సంవత్సర వేడుకల కోసం ప్రపంచం, ఇప్పుడు దుబాయ్ వైపు చూస్తోంది. 2024కి కుటుంబ-స్నేహపూర్వక ఉత్సవాల కోసం ఉత్సాహ పూరిత ప్రారంభాన్ని అందించడానికి రెడీ అవుతోంది. ఎప్పటికీ జనాదరణ పొందిన దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ పూర్తి స్వింగ్లో ఉంది - 14 జనవరి 2024 వరకు ఇది జరుగనుంది. దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ నూతన సంవత్సర పండుగ బాణాసంచా.. దుబాయ్ యొక్క నూతన సంవత్సర వేడుకలు దాని ప్రసిద్ధ నగరవ్యాప్త బాణాసంచా ప్రదర్శనలు లేకుండా పూర్తి కావు. ది పామ్ జుమేరా, బుర్జ్ ఖలీఫా మరియు బుర్జ్ అల్ అరబ్లలో జరిగే ఐకానిక్ డిస్ప్లే ఆకట్టుకుంటుంది. ఈమార్ట్ పెట్రోలియం ప్రదర్శించే దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ డ్రోన్ల ప్రదర్శనలు రాత్రపూట ఆకాశాన్ని కాంతివంతం చేస్తాయి. వీటికి పూర్తి ఉచితంగా హాజరుకావచ్చు, దుబాయ్ ఒపేరాలోని ఐకానిక్ డౌన్టౌన్ దుబాయ్ వేదిక వద్ద అమెరికన్ సింగర్ ఫెంటాస్టిక్ నెగ్రిటో మరియు దుబాయ్ ఒపెరా బిగ్ బ్యాండ్ మరియు డజే స్లిమ్స్ ఉల్లాసమైన సెట్లతో 2023కి నిష్కళంకమైన శైలిలో వీడ్కోలు పలకనున్నారు. ఇవి కాక ఎన్వైఈ బీచ్ ఫెస్టివల్, రిక్సోస్ ది పామ్లో జాన్ న్యూమాన్ ప్రదర్శన ఆకర్షణ కానుంది. అంతేనా, బుర్జ్ అల్ అరబ్లో జిప్సీ కింగ్స్తో పార్టీ , మిచెలిన్ ప్రశంసలు పొందిన చెఫ్లచే ఐదు-కోర్సుల భోజనంతో పాటు అందించ బడుతుంది. ఇవి నూతన సంవత్సర వేళదుబాయ్ లో కనిపిస్తున్న కొన్ని ఆకర్షణలు మాత్రమే ! ఎక్కువ విశ్రాంతి కోసం వెతుకుతున్న వారి కోసం, ఐరిష్ విలేజ్ అల్ గర్హౌడ్ కొత్త సంవత్సర వేడుకలను డిజే మైకీ రాస్ మరియు అచ్అవే నుండి లైవ్ ఎంటర్టైన్మెంట్తో మరింత వుత్సాహంగా మారుస్తుంది.

## వేదాంత్ ఫ్యాషన్ లిమిటెడ్ వెడ్డింగ్ కలెక్షన్



వేదాంత్ ఫ్యాషన్ లిమిటెడ్ తన వెడ్డింగ్ కలెక్షన్ లో భాగంగా అందరికి గౌరవానని తెచ్చిపెట్టే వేష్టి మరియు పంచకచమ్ లను పరిచయం చేసింది. బ్రాండ్ అంబాసిడర్ అయినటువంటి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ద్వారా ఈ అనుబంధాన్ని దక్షిణ భారతదేశంలో ఆవిష్కరించింది.వివాహ వేడుకల్లో వరుడు ధరించే వస్త్రాలు మరియు ప్రతీ పండుగ సందర్భంగా పురుషులు ధరించే సంప్రదాయ వస్త్రాల విభాగంగా అగ్రగామిగా ఉన్న సంస్థ మాన్యవర్. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన వేడుకలకు సంబంధించిన వస్త్రాలను ప్రపంచానికి అందించిన మాన్యావర్.. తాజాగా వివాహ కలెక్షన్ లో భాగంగా పంచకచం మరియు వేష్టికి సంబంధించిన వస్త్రాలను దక్షిణ భారతదేశంలో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. మాన్యవర్ విభాగంలో ఇది ఒక అద్భుతమైన మైలురాయి. అంతేకాకుండా ఇది దక్షిణ భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని స్వీకరించడానికి మాన్యావర్ సదా సిద్ధంగా ఉందని చెప్పేందుకు కూడ నిదర్శనందా భావించవచ్చు. ఈ అద్భుతమైన ప్రారంభానికి గుర్తుగా, మాన్యావర్ తయార్హోకర్అయ్యే బ్యానర్పై ఒక ఆకర్షణీయమైన క్యాంపెయిన్ ఫిల్మ్ ను ఆవిష్కరించింది. ఈ ఫిల్మ్ లో బ్రాండ్ అంబాసిడర్ రామ్ చరణ్ తన వివాహ వేడుక కోసం పంచకచం ధరించి కన్పిస్తారు. ఇందులో ఆయనకు జోడీగా శోభిత దూళిపాళ్ల నటంచింది.

క్యాంపెయిన్ లో నటించిన రామ్ చరణ్ మరియు శోభిత జంట.. దక్షిణ భారతదేశం యొక్క వివాహ వేడుకల్ని, వివాహ వేడుకల యొక్క గొప్పదనాన్ని చాటి చెప్పేదిగా ఉంది. అంతేకాకుండా వారసత్వం మరియు ఆధునికతను సమపాళ్లలో జోడించండం ద్వారా మాన్యావర్ నిబద్ధతతో స్పష్టంగా కన్పిస్తుంది. ఇక ఇందులో తైయార్ హోకే ఆయే అనే ట్యాగ్ లైన్ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. వరుడి పాత్రలో కన్పించిన రామ్ చరణ్ తన సొంత వివాహానికి ఆలస్యంగా వస్తాడు. ఆ క్షణంలో వరుడి కోసం ఎదురుచూస్తున్న వధువు ముఖం చిన్నబోతుంది. దాన్ని అర్థం చేసుకున్న వరుడు... తన ఆలస్యానికి కారణం చెప్పి ఆమె మోముపై చిరునవ్వులు చిందేలా చేస్తాడు. ఆ క్షణంలో వధువు హృదయాన్ని గెల్చుకునేందుకు రామ్ చరణ్ చేసేది నిజంగా మీ హృదయాన్ని ద్రవింపజేస్తుంది.ఈ ఉద్వేగభరితమైన ఫిల్మ్ మరియు మేకింగ్. దక్షిణ భారతదేశంలో వివాహ బంధానికి, సంప్రదాయాలకు ఇచ్చే ప్రాముఖ్యతను చాటిచెప్తుంది. ఈ సందర్భంగా ఉపయోగించే సంప్రదాయ వస్త్రాలు, అందులో భాగమైన పంచకచం యొక్క గొప్పదనాన్ని వివరిస్తుంది.

ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ... నేను మనస్ఫూర్తిగా చెప్తున్నాను... వివాహం సందర్భంగా మనం ఉపయోగించే ప్రతీ వస్తువు దక్షిణ భారత వారసత్వం యొక్క సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక వస్త్రాలు అయితే ప్రతీ పోగులో మన సనాతన ధర్మం యొక్క గొప్పదనాన్ని చాటిచెప్తాయి. నాకు మాన్యావర్పై చాలా అభిమానం ఉంది. అందుకే వారి క్యాంపెయిన్ లకు తరచుగా వస్తుంటాను. నేను వీటిగా ఆస్వాదిస్తున్నాను. ఇది నాకు ఆనందాన్ని ఇస్తుంది. ఇది మన ప్రతిష్టాత్మకమైన సంప్రదాయాలకు, దాని వెనుక ఉన్న కళాత్మకతకు మరియు దక్షిణ భారత వస్త్రధారణ యొక్క శాశ్వతమైన ఆకర్షణకు నివాళిగా ఉంటుంది అని అన్నారు ఆయన.

## వార్షిక టౌన్ హాల్‌లో సింక్రోనీ ఇండియా సందడి




హైదరాబాద్, - ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సింక్రోనీ తన వార్షిక థాంక్స్ గివింగ్ టౌన్ హాల్తో ఒక ముఖ్యమైన సందర్భాన్ని గుర్తించింది. హైదరాబాద్లోని గండిపేట్లోని ఆహ్వానం రిసార్ట్లో జరిగిన ఈ కార్యక్రమంలో 2800+ మంది ఉద్యోగులు పాల్గొన్నారు . ఈ సాయంత్రం వేడుక, స్నేహం మరియు గుర్తింపు కోసం ప్రయత్నాల సమ్మేళనంగా సంతోషంగా గడిపారు. పోర్ట్ఫోలియో ఎంగేజ్మెంట్ కార్యకలాపాలు, గేమ్లు మరియు స్ఫూర్తిదాయకమైన గ్లోబల్ లీడర్షిప్ సందేశాలతో కార్యక్రమం ప్రారంభమైంది, సంతోషం మరియు ఐక్యత యొక్క వాతావరణాన్ని సృష్టించింది. సింక్రోనీ యొక్క అంతర్గత రాక్ బ్యాండ్, రాజ్మాటాజ్ ప్రదర్శనలు మరియు సంగీతం, కళ, వినోదం మరియు క్రీడలు కల్పే ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనలు సాయంత్రానికి సంగీత మాయాజాలాన్ని జోడించాయి. ప్రఖ్యాత గాయని షల్మాలి ఖోల్గాడే తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్తో వాతావరణాన్ని మరింత విద్యుద్దీకరించి, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

థాంక్స్ గివింగ్ టౌన్ హాల్ అనేది మా ఉద్యోగుల అంకితభావం మరియు నిబద్ధతకు మా హృదయపూర్వక ప్రశంసలను తెలియజేయడానికి మేము నిర్వహించే ఒక సంప్రదాయం అని సింక్రోనీలో ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ వాటికా కౌరా అన్నారు. ఈ సంవత్సరం, మా ఉద్యోగుల మధ్య ఆనందం మరియు నిజమైన కనెక్షన్ మేము పెంపొందించడానికి ప్రయత్నిస్తున్న సానుకూల మరియు సమగ్ర సంస్కృతికి శక్తివంతమైన రిమైండర్. మా బృందం ఒకరికొకరు మరియు మా కంపెనీ పట్ల పరస్పర ప్రశంసలకు కట్టుబడి, ఈ సంప్రదాయాలను కాపాడుకోవడంలో మా నిబద్ధతను పటిష్టం చేస్తుంది. సమకాలీకరణలో, ఈ ఐక్యత మరియు స్వంతం అనే భావాన్ని పెంపొందించడానికి మేము మా అంకితభావంతో కృషి చేయాలని నిర్ణయించుకున్నాము అని ఆమె జోడించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు దుబాయ్ సిద్ధం



అద్భుతమైన నూతన సంవత్సర వేడుకల కోసం ప్రపంచం, ఇప్పుడు దుబాయ్ వైపు చూస్తోంది. 2024కి కుటుంబ-స్నేహపూర్వక ఉత్సవాల కోసం ఉత్సాహపూరిత ప్రారంభాన్ని అందించడానికి రెడీ అవుతోంది. ఎప్పటికీ జనాదరణ పొందిన దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ పూర్తి స్వింగ్లో ఉంది - 14 జనవరి 2024 వరకు ఇది జరుగనుంది.

దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ నూతన సంవత్సర పండుగ బాణాసంచా.. దుబాయ్ యొక్క నూతన సంవత్సర వేడుకలు దాని ప్రసిద్ధ నగరవ్యాప్త బాణాసంచా ప్రదర్శనలు లేకుండా పూర్తి కావు. ది పామ్ జుమేరా, బుర్జ్ ఖలీఫా మరియు బుర్జ్ అల్ అరబ్లలో జరిగే ఐకానిక్ డిస్ప్లే ఆకట్టుకుంటుంది. ఈమార్ట్ పెట్రోలియం ప్రదర్శించే దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ డ్రోన్ల ప్రదర్శనలు రాత్రపూట ఆకాశాన్ని కాంతివంతం చేస్తాయి. వీటికి పూర్తి ఉచితంగా హాజరుకావచ్చు, దుబాయ్ ఒపేరాలోని ఐకానిక్ డౌన్టౌన్ దుబాయ్ వేదిక వద్ద అమెరికన్ సింగర్ ఫెంటాస్టిక్ నెగ్రిటో మరియు దుబాయ్ ఒపెరా బిగ్ బ్యాండ్ మరియు డజే స్లిమ్స్ ఉల్లాసమైన సెట్లతో 2023కి నిష్కళంకమైన శైలిలో వీడ్కోలు పలకనున్నారు. ఇవి కాక ఎన్వైఈ బీచ్ ఫెస్టివల్, రిక్సోస్ ది పామ్లో జాన్ న్యూమాన్ ప్రదర్శన ఆకర్షణ కానుంది. అంతేనా, బుర్జ్ అల్ అరబ్లో జిప్సీ కింగ్స్తో పార్టీ , మిచెలిన్ ప్రశంసలు పొందిన చెఫ్లచే ఐదు-కోర్సుల భోజనంతో పాటు అందించ బడుతుంది. ఇవి నూతన సంవత్సర వేళదుబాయ్ లో కనిపిస్తున్న కొన్ని ఆకర్షణలు మాత్రమే ! ఎక్కువ విశ్రాంతి కోసం వెతుకుతున్న వారి కోసం, ఐరిష్ విలేజ్ అల్ గర్హౌడ్ కొత్త సంవత్సర వేడుకలను డిజే మైకీ రాస్ మరియు అచ్అవే నుండి లైవ్ ఎంటర్టైన్మెంట్తో మరింత వుత్సాహంగా మారుస్తుంది.

## మాన్యావర్ ప్రచార కర్తలుగా
## రామ్ చరణ్, శోభిత దూళిపాళ్ల



వేదాంత్ ఫ్యాషన్ లిమిటెడ్ తన వెడ్డింగ్ కలెక్షన్ లో భాగంగా అందరికి గౌరవానని తెచ్చిపెట్టే వేష్టి మరియు పంచకచమ్ లను పరిచయం చేసింది. బ్రాండ్ అంబాసిడర్ అయినటువంటి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ద్వారా ఈ అనుబంధాన్ని దక్షిణ భారతదేశంలో ఆవిష్కరించింది.వివాహ వేడుకల్లో వరుడు ధరించే వస్త్రాలు మరియు ప్రతీ పండుగ సందర్భంగా పురుషులు ధరించే సంప్రదాయ వస్త్రాల విభాగంగా అగ్రగామిగా ఉన్న సంస్థ మాన్యవర్. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన వేడుకలకు సంబంధించిన వస్త్రాలను ప్రపంచానికి అందించిన మాన్యావర్.. తాజాగా వివాహ కలెక్షన్ లో భాగంగా పంచకచం మరియు వేష్టికి సంబంధించిన వస్త్రాలను దక్షిణ భారతదేశంలో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. మాన్యవర్ విభాగంలో ఇది ఒక అద్భుతమైన మైలురాయి. అంతేకాకుండా ఇది దక్షిణ భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని స్వీకరించడానికి మాన్యావర్ సదా సిద్ధంగా ఉందని చెప్పేందుకు కూడ నిదర్శనందా భావించవచ్చు. ఈ అద్భుతమైన ప్రారంభానికి గుర్తుగా, మాన్యావర్ తయార్హోకర్అయ్యే బ్యానర్పై ఒక ఆకర్షణీయమైన క్యాంపెయిన్ ఫిల్మ్ ను ఆవిష్కరించింది. ఈ ఫిల్మ్ లో బ్రాండ్ అంబాసిడర్ రామ్ చరణ్ తన వివాహ వేడుక కోసం పంచకచం ధరించి కన్పిస్తారు. ఇందులో ఆయనకు జోడీగా శోభిత దూళిపాళ్ల నటంచింది.క్యాంపెయిన్ లో నటించిన రామ్ చరణ్ మరియు శోభిత జంట.. దక్షిణ భారతదేశం యొక్క వివాహ వేడుకల్ని, వివాహ వేడుకల యొక్క గొప్పదనాన్ని చాటి చెప్పేదిగా ఉంది. అంతేకాకుండా వారసత్వం మరియు ఆధునికతను సమపాళ్లలో జోడించండం ద్వారా మాన్యావర్ నిబద్ధతతో స్పష్టంగా కన్పిస్తుంది. ఇక ఇందులో తైయార్ హోకే ఆయే అనే ట్యాగ్ లైన్ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. వరుడి పాత్రలో కన్పించిన రామ్ చరణ్ తన సొంత వివాహానికి ఆలస్యంగా వస్తాడు.

## పేటీఎంలో మరోసారి ఉద్యోగాల కోత

### ఈసారి వెయ్యి మందికి పైనే తొలగింపు
### గతంలోనూ ఉద్యోగులను తొలగించిన పేటీఎం
### ఈ ఏడాది స్టార్టప్ కంపెనీలకు కలసి రాలేదంటున్న నిపుణులు - మొదటి మూడు త్రైమాసికాలలో 28 వేల ఉద్యోగులను తొలగించిన కంపెనీలు

న్యూఢిల్లీ : ప్రముఖ స్టార్టప్ కంపెనీ పేటీఎం మరొక మారు ఉద్యోగుల తొలగింపు చేపడుతోందని ప్రచారం జరుగుతోంది. ఈసారి దాదాపు వెయ్యి మంది ఉద్యోగులను ఇంటికి పంపించిందని, మరింత మందిని సాగనంపే ఏర్పాట్లు చేస్తోందని సమాచారం. ఖర్చుల నియంత్రణ, పునర్వ్యవస్థీకరణ పేరుతో ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. పేటీఎం మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్లో ఈ తొలగింపులు జరుగుతాయని అనధికారిక సమాచారం. ఈ ఏడాది మన దేశంలోని స్టార్టప్ కంపెనీలకు పెద్దగా కలసి రాలేదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వివిధ స్టార్టప్ కంపెనీలు ఈ ఏడాది మొదటి మూడు త్రైమాసికాలలో ఏకంగా 28 వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపించాయి. గత సంవత్సరం ఈ సంఖ్య 20 వేలు ఉండగా, 2021లో నాలుగు వేల మంది ఉద్యోగులు తమ జాబ్ కోల్పోయారు. ఫిన్టెక్ రంగంలో ఈ ఏడాది ఉద్యోగుల తొలగింపు విషయానికి వస్తే పేటీఎం టాప్లో ఉంది. సంస్థ వర్క్ ఫోర్స్లో దాదాపు 10 శాతం మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఉద్యోగుల తొలగింపు ప్రభావం స్టాక్ మార్కెట్పైనా పడింది. పేటీఎం షేర్ల విలువ దాదాపు 28 శాతం పడిపోయింది. గడచిన ఆరు నెలల్లో పేటీఎం షేర్ ధర 23 శాతానికి పైగా తగ్గింది.

## గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫైడ్ ఆర్గనైజేషన్‌గా క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్

ఢిల్లీ : భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్డి-ఆధారిత పంటల రక్షణ తయారీ మరియు మార్కెటింగ్ కంపెనీలలో ఒకటైన క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్, గ్రేట్ ప్లేస్ టు వర్క్ఎ సర్టిఫికేషన్ను పొందింది. ఇది సానుకూల మరియు ప్రగతిశీల కార్యాలయ సంస్కృతికి ప్రసిద్ధి చెందిన సంస్థల ప్రతిష్టాత్మక జాబితాలో క్రిస్టల్ క్రాప్ను ఉంచుతుంది. సంస్థ గురించి మాట్లాడుతూ, క్రిస్టల్ క్రాప్ ఎండి అంకుర్ అగర్వాల్ మాట్లాడుతూ, మేము పనిప్రదేశానికి బహుముఖ విధానాన్ని విశ్వసిస్తాము. అంతర్గత ప్రతిభ, చేరిక/వైవిధ్యం, లైన్ మేనేజర్ల కోసం శిక్షణ కార్యక్రమాలు, ఉద్యోగుల కోసం ఆవర్తన వరా వ్లు, పునరుద్ధరించిన బీమా క్లెయిమ్ పాలసీలు, ఆవర్తన ఆర్ఆర్ సెషన్లు మరియు ఉద్యోగులు మరియు హెచ్ఆర్ల మధ్య త్రైమాసిక పరస్పర చర్యలపై మా దృష్టి వర్క్ఫోర్స్ అనుభవాన్ని మెరుగుపరచడంలో మాకు సహాయపడింది. ఈ ఘనతపై క్రిస్టల్ క్రాప్ బిజేందర్ వాట్స్ మాట్లాడుతూ, మేము ప్రజల మొదటి సంస్థ, మరియు మేము ఉద్యోగి స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించే విధానాలపై దృష్టి పెడతాము. మరియు ఈ సర్టిఫికేట్ దానికి ధృవీకరణ. ఏదైనా సంస్థ ఉద్యోగి అనుభవం అని గుర్తుంచుకోండి, మేము ఎల్లప్పుడూ మా ఉద్యోగులకు అనుకూలమైన, సౌకర్యవంతమైన, ఉత్పాదకమైన మరియు ఆరోగ్యకరమైన స్వర్గధామంగా మార్చడానికి పని చేస్తున్నామన్నారు.

గ్రేట్ ప్లేస్ టు వర్క్ఎ అనేది వర్క్ప్లేస్ కల్చర్పై గ్లోబల్ అథారిటీ. 1992 నుండి, వారు ప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను సర్వే చేశారు మరియు గొప్ప పని ప్రదేశాన్ని నిర్వచించడానికి ఆ లోతైన అంతర్దృష్టులను ఉపయోగించారు: విశ్వాసం. వారి ఉద్యోగుల సర్వే ప్లాట్ఫారమ్ నాయకులకు అభిప్రాయం, నిజ-సమయ రిపోర్టింగ్ మరియు వ్యూహాత్మక వ్యక్తుల నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన అంతర్దృష్టులతో అధికారం ఇస్తుంది. ఇన్స్టిట్యూట్ 60 కంటే ఎక్కువ దేశాలలో వ్యాపారాలు, లాభాపేక్ష లేని మరియు ప్రభుత్వ ఏజెన్సీలకు సేవలు అందిస్తోంది మరియు మూడు దశాబ్దాలకు పైగా గొప్ప కార్యాలయాల లక్షణాలపై మార్గదర్శక పరిశోధనను నిర్వహించింది.

# పేదలకు సేవ చేయడంలో క్రైస్తవులు ముందు ఉంటారు : ప్రధాని మోడీ

● మోడీ అధికార నివాసంలో క్రిస్మస్ వేడుకలు ● చిన్న వయసులో క్రైస్తవులతో సత్సంబంధాలు ఉండేవన్న మోడీ ● ప్రతి ఒక్కరికి న్యాయం ఉండాలనేదే క్రీస్తు ఆశయమని వ్యాఖ్య



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ, చిన్న వయసులో తనకు క్రైస్తవ మతస్థులతో మంచి సంబంధాలు ఉండేవని చెప్పారు. విద్య, వైద్య రంగంలో క్రైస్తవులు ఎన్నో సేవలు అందిస్తున్నారని ఆయన కితాబు ఇచ్చారు. పేదలకు సేవ చేయడంలో క్రైస్తవులు ముందు ఉంటారని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరికి న్యాయం ఉండాలనేదనే ఏసు క్రీస్తు ఆశయమని మోడీ అన్నారు. దయ, కరుణ, సేవ అనే ఆదర్శాలతో జీవించాడని ఆయన చెప్పారు. ఉన్నత విలువలు పాటిస్తూ వారసత్వ రక్షణపై మనం అందరం దృష్టి సారించాలని ప్రధాని సూచించారు. పరస్పర సహకారం, సమన్వయంతో అందరం ముందుకు సాగుదామని మోడీ పిలుపు ఇచ్చారు.

# తెలంగాణ నుంచి సోనియా పోటీ ?

● సీటు నిర్ధారణ ● మల్కాజ్‌గిరి నుంచి పోటీ అవకాశం ● బీజేపీ నుంచి సినీ సెలబ్రిటీ !
● బీజేపీ కేడర్ సంసిద్ధతకై 28న అమిత్ షా రాక ● మరో ఎన్నికల సమరం



హైదరాబాద్ : తెలంగాణలో లోక్ సభ ఎన్నికల సమరం మొదలైంది. పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. ఇప్పటికే కాంగ్రెస్ 17 లోక్ సభ నియోజకవర్గాల్లో 12 స్థానాలకు దాదాపు అభ్యర్దులను ఖరారు చేసింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేడర్‌ను ఎన్నికలకు సిద్ధం చేయడానికి ఈ నెల 28న అమిత్ షా హైదరాబాద్ వస్తున్నారు. అటు బీఆర్‌ఎస్‌తో కె తారక రామారావు చేవెళ్ల నుంచి లోక్ సభ ఎన్నికల సమీక్షలు ప్రారంభించారు. ఈ సమయంలోనే కాంగ్రెస్ నేత సోనియా గాంధీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయడం ఖాయమనే ప్రచారం సాగుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ ఇప్పుడు లోక్ సభ సమరానికి సిద్ధం అవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై పార్టీ కసరత్తు ప్రారంభించింది. మరొక వైపు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ నుంచి పోటీ అంశాన్ని హైకమాండ్ పరిశీలిస్తోంది. సోనియాను మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయించే ఆలోచనలో తెలంగాణ నేతలు ఉన్నట్లు సమాచారం. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ మల్కాజ్‌గిరి నుంచి ఎంపీగా గెలిచారు. తొలుత మెదక్ నుంచి సోనియాను పోటీ చేయించాలని భావించినా ఢిల్లీ నేతల చర్చల తరువాత ఇప్పుడు సోనియాను మల్కాజ్‌గిరి నుంచే పోటీ చేయించే అవకాశం ఉందని చెబుతున్నారు. కాగా, సంక్రాంతికి కాంగ్రెస్ అభ్యర్థులను ఫైనల్ చేసే అవకాశం ఉంది.

సోనియా పోటీ చేస్తారా ? : బీఆర్‌ఎస్‌కు మల్కాజ్‌గిరి ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా గెలవలేదు. మాజీ మంత్రి మల్లారెడ్డిని ఇక్కడ బరిలోకి దింపే అవకాశం ఉంది. సోనియా పోటీకి దిగితే బీఆర్‌ఎస్‌కు ఆ సీటులో గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారనున్నది. ఇక, బీజేపీ నుంచి పలువురు ముఖ్య నేతలు మల్కాజ్‌గిరి సీటు కోసం పోటీ పడుతున్నారు. మల్కాజ్‌గిరి దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గం. అక్కడ ఉత్తరాది ప్రభావం ఎక్కువ. కచ్చితంగా మోడీ ఫ్యాక్టర్ పని చేసే అవకాశం ఉంది. 2019 ఎన్నికల్లో అదే స్థానం నుంచి ఎన్. రామచంద్రరావు పోటీ చేసి ఓడిపోయారు. దీనితో ఈసారి తనకు ఛాన్స్ ఉంటుందేమోనని ఈటల భావిస్తున్నారు. అయితే, అదే సీటు మీద జాతీయ నేత మురళీధర్ రావు ఫోకస్ చేయడం ఆసక్తిగా మారింది. అయితే, సోనియా పోటీ చేయడం ఖాయమైతే అక్కడ నుంచి సినీ సెలబ్రెటీని బరిలోకి దింపే ఆలోచనలో బీజేపీ ఉన్నట్లు పార్టీ నేతల్లో చర్చ సాగుతోంది.

బీజేపీ నుంచి ఎవరు ? : కొన్ని రోజుల క్రితం వరకు ప్రధాని నరేంద్ర మోడీ సైతం దక్షిణాది నుంచి ఈ సారి పోటీ చేయబోతున్నారని, అందులో భాగంగా మల్కాజ్‌గిరి నుంచి పోటీకి ఛాన్స్ ఉందనే ప్రచారం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ నుంచి సోనియా పోటీ ఖాయమని కాంగ్రెస్ నేతలు చెబుతున్న సమయంలో బీజేపీ నుంచి ఎవరిని బరిలోకి దించుతారనేది ఆసక్తికరంగా మారింది. గతంలో టీడీపీలో రాజ్యసభ సభ్యురాలిగా, తరువాత సమాజ్‌వాదీ పార్టీ ఎంపీగా ఉత్తర ప్రదేశ్ నుంచి పని చేసిన ప్రముఖ మాజీ హీరోయిన్ జయప్రద, మరో హీరోయిన్ మాజీ ఎమ్మెల్యే జయసుధ పేర్లను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. మల్కాజ్‌గిరి లోకసభ పరిధిలో ఏపీ మూలాలు చెందిన వోటర్లు ఎక్కువగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలు నాలుగు ఉన్నాయి. దీనితో, వారి వోట్లతో పాటు మోడీ ఛరిష్మా కలసి వస్తుందని అంచనా వేస్తున్నారు. సోనియా పోటీ ఖరారైతే బీజేపీ తమ అభ్యర్దిని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వల్ప అస్వస్థత


### జూబ్లీహిల్స్‌లోని సీఎం ఇంటి వద్ద పరీక్షించి... మందులిచ్చిన ఫ్యామిలీ డాక్టర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయన జ్వరం బారినపడ్డారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో డాక్టరు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మూడు రోజుల నుంచి ఆయన జ్వరం, గొంతు నొప్పితో బాధపతున్నట్లు తెలుస్తోంది.ఆయన ఇంటి వద్ద ఫ్యామిలీ డాక్టర్... రేవంత్ రెడ్డిని పరీంచి, మందులిచ్చినట్టు తెలుస్తోంది. ఆదివారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో రేవంత్ రెడ్డి కాస్త నీరసంగా కనిపించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత నుంచి రేవంత్ రెడ్డి అస్వస్థతకు గురైనట్లుగా సమాచారం.

# దేశంలో కొవిడ్ కల్లోలం

● 63 జేఎన్ 1 వేరియంట్ కేసులు ● తెలంగాణలో 2 కేసులు
● 24 గంటల్లో 628 కరోనా కొత్త కేసులు నమోదు
● 4 వేలు దాటిన యాక్టివ్ కేసులు



న్యూఢిల్లీ : కరోనా మహమ్మారి మరొక సారి దేశాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త వేరియంట్లు పుట్టుకువస్తుండడంతో కొవిడ్ భయాలు ఇంకా వీడడం లేదు. కొన్ని నెలలుగా దాదాపుగా తగ్గిపోయిన రోజు వారీ కేసులు ఇటీవలి కాలంలో భారీగా పెరుగుతుండడంతో మరొక సారి కొవిడ్ ముప్పు ముంచుకు వస్తుందేమోనని తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. కొత్త వేరియంట్ జేఎన్ 1 కారణంగానే దేశంలో ఈ కేసుల పెరుగుదలకు కారణం అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 4 వేలు దాటింది. కొత్తగా గత 24 గంటల్లో 628 కొత్త కరోనా కేసులు వెలుగు చూశాయి. కొవిడ్ ధాటికి మరొకరు బలి అయ్యారు. మరొక వైపు, కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 రోజు రోజుకూ విస్తరిస్తోంది. ఆదివారం (24) వరకు దేశంలో మొత్తం 63 జేఎన్ 1 కొవిడ్ వేరియంట్ కేసులు కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వాటిలో ఒక్క గోవా నుంచే 34 కేసులు నమోదైనట్లు తెలిపాయి. మహారాష్ట్ర 9, కర్నాటక 8, కేరళ 6, తమిళనాడు 4, తెలంగాణ నుంచి 2 జేఎన్ 1 కేసులు నమోదైనట్లు చెప్పాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం దేశంలో 4054 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆదివారానికి 3742 గా ఉన్న యాక్టివ్ కేసుల సంఖ్య సోమవారానికి 4 వేలు దాటింది. కరోనా కారణంగా గడచిన 24 గంటల్లో కేరళలో ఒకరు మరణించారు. ఇక ఈ 628 కొత్త కేసుల్లో జేఎన్ 1 కొత్త వేరియంట్ మొదటిసారిగా గుర్తించిన కేరళలో ఒక రోజులో అత్యధిక సంఖ్యలో 128 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. మరొక వైపు, దేశవ్యాప్తంగా కరోనా కారణంగా ఇప్పటి వరకు 5,33,334 మంది మృత్యువాత పడ్డారు. గడచిన 24 గంటల్లో కరోనా నుంచి 315 మంది కోలుకున్నారు. ఇక దేశవ్యాప్తంగా రికవరీ రేటు 98.81 శాతంగా ఉండగా మరణాల రేటు 1.18 శాతంగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఇక దేశంలో ఆదివారం 656, శనివారం 752 కేసులు నమోదయ్యాయి. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న వేళ ఎటువంటి భయాందోళనకూ గురి కావలసిన అవసరం లేదని కేంద్రం సూచించింది. కానీ అదే సమయంలో కరోనా నిబంధనలు పాటించాలని కేంద్రం కోరింది.

## సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేస్తాం

### మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సింగరేణి ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఆర్జీ 3 పరిధిలోని ఏఎల్‌పీ, ఓసీపీ 1, ఓసీపీ 2 బొగ్గు గనుల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ తరువున మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఐఎన్టీయూసీ కార్మిక సంఘాన్ని గెలిపించాలని సింగరేణి కార్మికులను కోరారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామన్నారు. నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను ఏర్పాటు చేస్తామన్నారు. డిపెండెంట్ కార్మికులకు డబ్బులు ఖర్చు కాకుండా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిస్కారానికి హైపవర్ కమిటీ ఏర్పాటు చేస్తామని శ్రీధర్ బాబు ప్రకటించారు.

## కారుణ్య నియామకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం : మంత్రి పొంగులేటి హామీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి కారుణ్య నియామకాలు కాంగ్రెస్తోనే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సింగరేణి ఎన్నికల్లో భాగంగా మంత్రి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ సోద రులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఇల్లందు సింగరేణి జెకె ఓపెన్ కాస్ట్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన పిట్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోరం కనకయ్యను అధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లకి అభినందనలు తెలిపారు. సింగరేణి ప్రాంతంలో ఉన్న కార్మిక సోదరులందరూ ఐఎన్టియుసిని ఆదరించాలని కోరారు.కార్మికుల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉందని, వారి గుండెల్లో ఇందిరమ్మ రాజ్యం ఉందని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. సింగరేణిలో టీబీజీకేఎస్ మాయమాటలు చెప్పి రెండు పర్యాయాలు గెలిచిందని, బీఆర్ఎస్ పార్టీలో ఉండి మోసపోయి గోసపడి ఈరోజు విముక్తి అయ్యారన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం కృషి చేస్తానన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో 15 వేల మంది ఉద్యోగాల తగ్గింపు జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను చేపట్టే కార్యక్రమం ప్రారంభించిందని చెప్పారు.జేకేఓసి ఎక్స్టెన్షన్ చేస్తామని, కార్మికులకు రూ. 20 లక్షల వడ్డీలేని రుణాన్ని అమలు చేస్తామని, ఇన్కంటాక్స్ మినహాయింపు కార్యక్రమాన్ని మన ప్రభుత్వం తీసుకోబోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కారుణ్య నియామకాలు న్యాయంగా జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కారుణ్య నియామకాల కోసం ఉద్యోగానికి రూ. నాలుగు లక్షలు చేతులు మారాయని, కారుణ్య నియామకాల కోసం ఖర్చు పెట్టుకుండా ఇప్పించే బాధ్యత తనదని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు..

## ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం: కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను క్రమంగా అమలు చేస్తామని, ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు జరిగే ప్రజాపాలనలో ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం నాడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి సురేఖ సుడిగాలి పర్యటన జరిపారు. మేడారంలోని సమ్మక్క సారలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ జాతర ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. అనంతరం వరంగల్‌లోని ఓ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పర్యటన సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా ప్రజాపాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన ద్వారా పేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాబట్టి ప్రజలంతా వారి వారి డివిజన్లలో... వారి వారి గ్రామాల్లో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్నారు. వాటిని ఆన్ లైన్ చేసి... వెరిఫికేషన్ చేసి.. అర్హులైన వారిని ఎంపిక చేసి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ డీఎన్‌ఏలో హిందూ వ్యతిరేక ధోరణి

● సనాతన ధర్మాన్ని అవమానించినప్పుడు రాహుల్ గాంధీ ఎందుకు స్పందించలేదు ● డీఎంకే నేతలు దేశాన్ని విఛ్ఛిన్నం చేసేలా మాట్లాడుతుంటే కాంగ్రెస్ ఎందుకు అదుపు చేయడం లేదు ● ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో రాహుల్ గాంధీ చెప్పాలి ● హిజాబ్ వివాదంపై కూడా రాహుల్ గాంధీ వైఖరిని వెల్లడించాలి ● కాంగ్రెస్ అంటేనే మోసం, కుట్ర, మభ్యపెట్టడం ● తెలంగాణలో హామీల అమలుకు మరికొంత సమయం ఇస్తాం ● తగిన సమయంలోగా హామీలు అమలు చేయకపోతే కచ్చితంగా పోరాటం చేస్తాం ●బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ డీఎన్ఏలోనే హిందూ వ్యతిరేక ధోరణి ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే నేతలు హిందువుల మనోభావాలు దెబ్బతినేలా సనాతన ధర్మాన్ని అవమానిస్తూ మాట్లాడినప్పుడు, హిందీ మాట్లాడే రాష్ట్రాలను గోమూత్ర రాష్ట్రలంటూ అవహేళన చేసినప్పుడు కూటమిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యల పట్ల రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హిజాబ్ వివాదంపై కూడా రాహుల్ గాంధీ వైఖరిని వెల్లడించాలని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం, కుట్ర, మభ్యపెట్టడం అని విమర్శించారు. తెలంగాణలో హామీల అమలుకు మరికొంత సమయం ఇస్తామని, తగిన సమయంలోగా హామీలు అమలు చేయకపోతే కచ్చితంగా పోరాటం చేస్తామని తెలిపారు. సోమవారం నాడు హైదరాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

కొన్ని వర్గాల ఓట్ల కోసం దురదృఎష్టవశాత్తు కాంగ్రెస్ మిత్రపక్షమైన డీఎంకే పార్టీ నాయకులు విద్వేష వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా కొంత మంది నేతలు వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఒక రాష్ట్రంలో ఓట్ల కోసం దేశాన్ని అవమానించడం సరికాదని సూచించారు. సనాతన ధర్మాన్ని అవమానించేలా మాట్లాడడం, హిందీ మాట్లాడే రాష్ట్రాలను గోమూత్ర రాష్ట్రాలంటూ హేళన చేయడం, వలస కార్మికులను అవమానించడం వంటివి చేస్తున్నా ఇండియా కూటమికి పెద్దన్న పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశాన్ని ఐక్యం చేయడానికి భారత్ జోడో యాత్ర చేశానని రాహుల్ గాంధీ చెబుకుంటున్నారని, కానీ అందుకు వ్యతిరేకంగా వారి మిత్రపక్షం చేస్తున్న వ్యాఖ్యలపై మాత్రం పట్టనట్టు ఉంటున్నారని విమర్శించారు. భారత్ జోడో యాత్ర అన్నది కేవలం ప్రచారం కోసమే అన్నది తేలిపోయిందని స్పష్టం చేశారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతినేలా సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడే సీరియస్ గా తీసుకొని రాహుల్ గాంధీ స్పందించి ఉంటే పదేపదే ఇలా వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదని అభిప్రాయపడ్డారు. కేవలం ఎన్నికలప్పుడే పనిచేసే రాహుల్ గాంధీని అందరూ ఎన్నికల గాంధీ అని పిలుస్తారని విమర్శిం చారు. దేశ ప్రజలకు రాహుల్ గాంధీ సమా. దానం చెప్పాలని, ఇండి యా కూటమికి నేతృా ఎత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ జవాబుదారిగా ఉం డాలని డిమాండ్ చేశారు. దేశానికి రాహుల్ గాంధీ ఏం సందేశమిస్తున్నారని ప్రశ్నించారు. కార్మికుల పట్ల గౌరవం ఉందని, హిందీ మాట్లాడే రాష్ట్రాలను అవమానించరాదని, హిందూ వ్యతిరేకి కాదని రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. వలస కార్మికులంటే ప్రగతిలో భాగస్వాములని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ గారు అన్నారని, కార్మికుల పట్ల తమ పార్టీకి అపారమైన గౌరవం ఉందని, కానీ కాంగ్రెస్ పార్టీకి అలాంటి గౌరవమర్యాదలేవీ లేవని ధ్వజమెత్తారు. కర్నాటకలో హిజాబ్ వివాదంపై స్పందిస్తూ... ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏవేవో హామీలు ఇస్తుందని, కానీ ఎన్నికల తర్వాత వాటిని విస్మరిస్తుందని ఆరోపించారు. హామీలను అమలు చేసి చూపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి లేదని స్పష్టం చేశారు. ఆ రాష్ట్రంలో గ్యారెంటీల పేరిట హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదని ప్రస్తావించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై స్పందిస్తూ... రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 20 రోజులే అవుతోందని, ఎన్నికల ఫలితాలపై తాము మదింపు చేస్తున్నామని అన్నారు. కాబట్టి ప్రభుత్వానికి మరికొద్ది రోజుల పాటు సమయం ఇవ్వాలని, ఆ తర్వాత పరిస్థితిని చూద్దామని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చుతుందని ఆశిస్తున్నామని, తగిన సమయంలోగా హామీలను అమలు చేయకపోతే తాము కచ్చితంగా ప్రశ్నిస్తామని తెలిపారు.

## దివ్యాంగులను అన్ని విధాల ఆదుకున్న నాయకుడు కేసీఆర్

### మాజీ మంత్రి హరీశ్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: దివ్యాంగులకు అన్ని విధాల అండగా ఉన్న నాయకుడు, మానసిక దివ్యాంగుల పట్ల మానవతా హృదయాన్ని చాటుకున్న నేత కేసీఆర్ అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. జిల్లాలో కేంద్రంలో లయన్స్, అలాయన్స్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు అభయ జ్యోతి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో దివ్యాంగులకు రూ. నాలుగు వేల పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్దే అన్నారు. దేశంలోనే దివ్యాంగులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఆరు వేలు ఇస్తామన్నారు.. వెంటనే ఇవ్వాలని దివ్యాంగుల పక్షాన డిమాండ్ చేశారు. దివ్యాంగ వికలాంగులకు అభయ జ్యోతి అందించే సేవలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. కొంతమంది మానసిక దివ్యాంగుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తారు. అలాంటి వారు నా దృఎష్టి లో మనుషులు కాదన్నారు. మానసిక దివ్యాంగుల అవసరాల కోసం నాజీతం నుంచి కొంత ఆర్థిక సాయం చేస్తానన్నారు. కంటి సమస్యలు పరిష్కారం అయ్యేలా సిద్దిపేటలోనే ఎల్వీ ప్రసాద్ దవాఖానను ఏర్పాటు చేశామని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభయ జ్యోతి శాశ్వత భవన నిర్మాణానికి తన వంతు సహకారం అదజేస్తానని హామీనిచ్చారు

# ఇదీ పనితనం

## రేవంత్ రెడ్డితో పోలుస్తూ కేసీఆర్‌కు విజయశాంతి చురక

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ మఖ్యమంత్రి కేసీఆర్‌ను... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోలుస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి చురక అంటించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి సెలవు దినం రోజున కూడా పని చేస్తున్నారని, కానీ కేసీఆర్ పనిదినం రోజున కూడా సెలవు తీసుకున్నారని విమర్శలు గుప్పించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం: ఎంపీ రంజిత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన లక్షా తొమ్మిది వేల మెజార్టీ కంటే ఎక్కువ వస్తుందని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి తెలిపారు. సోమవారం నాడు చేవెళ్లో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ... నన్ను చేవ్లె ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయమని చెప్పారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్. మీఆర్ఎస్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది. బీఆర్ఎస్ ఏం చేయలేదని కాంగ్రెస్ పార్టీ చెప్పడం అసత్యం. కాంగ్రెస్ రాష్ట్రంలో 412 హామీలు ఇచ్చింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పూంచ్‌లో కొనసాగుతున్న ఉగ్ర వేట

● పరిస్థితిని స్వయంగా సమీక్షించిన ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే
● ఉగ్రవాద నిరోధక గ్రిడ్ పటిష్ఠతపై మేధోమథనం
● అమర సైనికులకు కన్నీటి వీడ్కోలు



శ్రీనగర్ : జమ్ము కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో ఐదుగురు జవాన్లను ఊచకోత కోసిన ముష్కరుల కోసం గాలింపు చర్యలను వేగవంతం చేశారు. ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే పూంచ్‌లో పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. ఇప్పటికే రాజౌరికి అదనపు బలగాలను తరలించారు. సరిహద్దులపై హెలికాప్టర్లతో నిఘా పెట్టారు. జమ్మూ డివిజన్‌లోని పూంచ్, రాజోరి జిల్లాల్లో భద్రతా బలగాల సెర్చ్ ఆపరేషన్ సోమవారం ఐదవ రోజు కొనసాగింది. ఉగ్రవాదుల కోసం పోలీసులు, ఆర్మీ, సీఆర్‌పీఎఫ్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. నాలుగవ రోజు రెండు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. అదే సమయంలో, పూంచ్‌లో ఉగ్రవాదుల దాడిలో వీర మరణం పొందిన భారత సైనికుల త్యాగం దృష్ట్యా ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే జమ్మూ చేరుకున్నారు. రాజౌరీ– పూంచ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద ఘటనలు, ఉగ్రవాద నిరోధక గ్రిడ్‌ను పటిష్ఠం చేయడంపై ఆయన అధికారులతో మేధోమథనం చేపట్టారు. మరొక వైపు అమరులైన ఐదుగురు జవాన్ల భౌతికకాయాలను స్వస్థలాలకు తరలించారు. కాన్పూర్‌కు చెందిన కరణ్ సింగ్ యాదవ్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు స్థానికులు. సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. అటు ఉగ్రవాదుల దాడులకు నిరసనగా జమ్ములో నిరసనలు కొనసాగుతున్నాయి. డోగ్రా ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉత్తర కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్– ఇన్– చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, జమ్మూకు చెందిన వైట్ నైట్ కోర్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ సందీప్ జైన్, సీనియర్ సివిల్ అడ్మినిస్ట్రేషన్, పోలీసు అధికారులు నిఘా కోసం రాజౌరీ– పూంచ్‌లో క్యాంప్ చేస్తున్నారు. పూంచ్ జిల్లాలోని సావ్ని ప్రాంతంలో ఉగ్రవాదుల దాడి జరిగిన ప్రదేశానికి సమీపంలో అనుమానాస్పద స్థితిలో ముగ్గురు గ్రామస్థుల మృతదేహాలను వెలికితీయడంపై ఆర్మీ అంతర్గత దర్యాప్తు ప్రారంభించింది. మరొక వైపు గాలింపు సందర్భంగా ముగ్గురు స్థానికులు చనిపోవడంపై విచారణకు ఆదేశించింది ప్రభుత్వం. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.





# భారత ఆర్థిక వ్యవస్థపై సరికొత్త కోవిడ్ ప్రభావం

## సామాన్యుడి జీవనం మరోమారు అస్తవ్యస్తం

### మరో ఐదేళ్ల వరకు ప్రభావం చూపే అవకాశం

**కోవిడ్-19 మహమ్మారి దుష్ప్రభావం భారత దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అందునా ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే, అధిక జనాభా ఉన్న భారత దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందనే చెప్పాలి. 2020లో ఈ మహమ్మారి దేశంలో ప్రవేశించడానికి ముందు ఉన్న 12 శాతం ఔట్‌పుట్ కన్నా తక్కువ స్థాయికి రాబోయే ఐదేళ్ళలో పతనమవు తుందని ఆర్థిక నిపుణుల హెచ్చరికలు ఇప్పుడు వాస్తవ రూపం దాలుస్తున్నాయి. ఈ నివేదికను రూపొందించారు. రాబోయే ఐదేళ్ళలో భారత దేశ వృద్ధి రేటు 4.5 శాతం ఉండవచ్చునని, ఇది కరోనా వైరస్ రాక ముందు ఉన్న 6.5 శాతం కన్నా తక్కువ అని నిపుణులు తెలిపారు. 2020కి ముందు వృద్ధిని ఆటంకపరుస్తున్న అంశాలు మరింత దయనీయంగా మారుతాయని పేర్కొ న్నారు. కార్పొరేట్ సంస్థలు, బ్యాంకుల నిరర్థక ఆస్తులు పెరగడం, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల పతనం, లేబర్ మార్కెట్ బలహీనపడటం వంటివి 2020కి ముందు వృద్ధిని ఆటంకపరి చాయన్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును కోవిడ్-19కు పూర్వపు స్థాయి కన్నా తక్కువకు తగ్గించే అవకాశం ఉందని హెచ్చరిస్తుండటం గమనార్హం.**




ఆర్థిక వ్యవస్థ ఈ పరిస్థితిలో ఉన్నప్పటికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తున్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థను 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్లకు అభివృద్ధిపరుస్తామని చెప్తున్నారు. వృద్ధికి ఊతం ఇవ్వడానికి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన చర్యలు డిమాండ్ను బలపరచ డానికి తగిన స్థాయిలో లేవనే విమర్శలు వస్తున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకుపై మరింత భారం మోపినట్లు కొందరు విమర్శిస్తున్నారు. భారతీయ రిజర్వు బ్యాంకు ప్రచురించిన వివరాల ప్రకారం, ఆర్థిక వ్యవస్థ చారిత్రక సాంకేతిక ఆర్థిక మాంద్యంలోకి ప్రవేశించింది. వైరస్ ప్రారంభ దశలలో తీసుకున్న అనుకూల-క్రియాశీల చర్యలు మహమ్మారికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం చేయడంలో సహకరించాయి. అయినప్పటికీ, అకాల మరణం కూడా చాలా బాధాకరమైంది.. దేశ పరిమాణం, కనెక్టివిటీని బట్టి ప్రపంచంలో కోవిడ్ -19 మరణాల రేటు తక్కువగా..రికవరీ రేటు ఎక్కువ గా ఉంది. యాక్టివ్ కేసులు గణనీయంగా పడిపోతున్నాయి. మహమ్మారిపై పోరాటంలో ముందస్తు నిర్ణయాలు, చర్యలు సహకరించాయన్నది ప్రధాని చెపుతున్న మాట. కరోనావైరస్ యొక్క వేగవంతమైన వ్యాప్తి కారణంగా, ప్రపంచం మొత్తం దాని ప్రభావాలలో తిరుగుతూనే ఉంది. కోవిడ్-19 ను మహమ్మారిగా ప్రకటించి 10 నెలలైంది. ప్రపంచవ్యాప్తంగా టీకాలు వేయడం మరియు యథాతథ స్థితిని మార్చడంలో అవి ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో మనం ఇంకా చూడలేదు.

#### భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో, భారత ఆర్థిక వ్యవస్థ కూడా తీవ్రంగా ప్రభావితమైంది, ప్రజలకు మరియు వ్యాపారాలకు అనేక పరిణామాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని ఘోరమైన పరిణామాలను కలిగి ఉండగా, రాబోయే నెలల్లో దేశం పూర్తిగా కోలుకుంటుందనే ఆశ కూడా ఉంది. ఏదేమైనా, గత కొన్ని నెలల్లో ఏమి జరిగిందో అర్థం చేసుకోవడం అవసరం, తద్వారా సవాళ్లకు సరైన పరిష్కారాలను కనుగొంటామని నిపుణుల మాట.

#### స్వేచ్ఛా ఉద్యమానికి పరిమితుల కారణంగా

వైరస్ వ్యాప్తి చెందడం మొదలుపెట్టినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన స్వేచ్ఛా ఉద్యమానికి పరిమితుల కారణంగా సేవల రంగంపై అతిపెద్ద ప్రభావాలలో ఒకటిగా ఉంది. ప్రజా రవాణా ద్వారా ప్రజలు తమ కార్యాలయాలకు వెళ్లలేక పోవడంతో ఇది నిరుద్యోగం పెరగడానికి దారితీసింది. అంతేకాకుండా, భారతదేశంలో ఎక్కువ శాతం ఉపాధి అసంఘటితంగా కొనసాగుతోంది, పని లేకపోవడం వల్ల వలస కూలీలు తిరిగి వారి స్వగ్రామాలకు వెళ్ళవలసి వస్తుంది. పర్యాటక, రిటైల్ మరియు ఆతిథ్య రంగాలపై ప్రతికూల ప్రభావం చూపింది. ప్రకాశవంతమైన వైపు, తదుపరి అన్‌లాక్‌లు పరిస్థితిని మెరుగుపరిచాయి మరియు డిమాండ్‌ను చాలా వరకు తీసుకువచ్చాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సిఐఐటి) ప్రకారం దీపావళి సీజన్లో 10.8% డిమాండ్ పెరిగింది, మరియు మార్కెట్ ఉత్పత్తి ఊపందుకుంది.



#### నిర్మాణాత్మక మార్పులు అవసరం

సమస్యల ప్రకారం కంపెనీలు తమ కార్యకలాపాలలో చేయాల్సిన నిర్మాణాత్మక మార్పులు. వ్యాప్తి సామాజిక దూర నిబంధనల కారణం గా ఇంటి నుండి పని మరియు ఎక్కడి నుండైనా పని ఎంపికల విస్తరణకు దారితీసింది. కోవిడ్-19 కి ముందు ఇది ఊహించలేము, ఎందుకంటే ప్రజలు పని చేయడానికి భౌతికంగా నివేదించవలసి ఉంటుంది. సంస్థలకు మరియు ఉద్యోగులకు ఒక విజయ-విజయం దృష్టాంతం ఉద్భవించింది, ఎందుకంటే ఇది కంపెనీలు తమ స్థిర ఓవర్ హెడ్లను తగ్గించటానికి అనుమతిం చాయి, అయితే ఇది ప్రయాణ సమయాన్ని ఆదా చేసే ఉద్యోగులకు సహాయపడింది. ఉద్యోగులు ఇప్పుడు సాధారణంగా తమ ఊరిలోనే ఉన్నందున సంబంధిత ఖర్చును కూడా ఆదా చేసుకోగలుగుతారు. మరోవైపు కంపెనీలు రియల్ ఎస్టేట్ మరియు ఇతర ఓవర్ హెడ్లపై ఖర్చులను తగ్గిస్తున్నాయి. ఉద్యోగులు పునరావాసం అవసరం లేనందున వారు ఇప్పుడు టైర్ 3 మరియు 4 పట్టణాల నుండి చురుకుగా తీసుకుంటున్నారు.

#### ఆరోగ్య రంగంలో కూడా

ఆరోగ్య రంగంలో పరిస్థితి కూడా అలాగే ఉంటుంది. కంపెనీలు పెద్ద అమ్మకాల పరిమాణాన్ని సాధించగలిగినందున ఆరోగ్య మరియు ఫార్మా రంగాలు స్టాక్ ధరల పెరుగుదలను చూశాయి. ప్రస్తుత ఆరోగ్య సంక్షోభ సమయంలో వినియోగదారులు వారి మందులు మరియు ఆరోగ్య ప్రణాళికల కోసం వైద్యులను సంప్రదించ డానికి మొబైల్ అనువర్తనాలను ఉపయోగిస్తు న్నందున ఫార్మా మరియు హెల్త్ టెక్ కంపెనీలు డిజిటల్ ప్రదేశంలోకి ప్రవేశి స్తున్నాయి. వైరస్ వ్యాప్తికి ముందే పరిశ్రమ వృద్ధి పథంలో ఉంది. కోవిడ్-19 వృద్ధిని మరింత వేగ వంతం చేసింది. ఈ పరిణామాల పర్యవసానంగా, మేము ఇప్పుడు అన్ని వాటాదారుల నుండి ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై ఎక్కువ దృష్టి పెడుతున్నాము.

#### బ్యాంకుల ఆర్థిక చర్యలు

సంక్షోభం నేపథ్యంలో, ప్రభుత్వాలు మరియు కేంద్ర బ్యాంకులు ప్రపంచ ఆర్థిక సంక్షోభం యొక్క గరిష్ట సమ యంలో ప్రకటించిన దానికంటే పెద్ద ద్రవ్య మరియు ఆర్థిక చర్యలతో స్పందించాయి, ఇది అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో సున్నా రేటుకు దారితీసింది. ఇది ప్రపంచ ద్రవ్యత పెరగడానికి దారి తీసిం ది, దీని ఫలితంగా, భారతదేశంతో సహా

అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలోకి, ఆర్థిక సంవత్సరం 2021 లో ఇప్పటి వరకు 2 లక్షల కోట్ల రూపాయలు, పెద్ద ఎఫ్ఐఐగా ప్రవహించింది. ఇది స్టాక్ మార్కెట్లలో బలమైన బుల్ రన్ కు దారితీసింది, బెంచిమార్కు సూచీలు, వాటి ఆల్-టైమ్ గరిష్టాలలో ట్రేడవుతున్నాయి. మార్కెట్ రికవరీ యొక్క ముఖ్య ముఖ్యాంశాలలో ఒకటి రిటైల్ భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల, పెట్టుబడిదారులు మార్కెట్లలోకి ప్రవేశించడానికి చౌక విలువలను సద్వినియోగం చేసుకున్నారు.

#### దవ్యోల్బణాన్ని అధిగమించేలా

చివరగా, మహమ్మారి ఆర్థిక వివేకం యొక్క అర్హతలను మనకు నేర్పింది. మీరు సాధారణ పెట్టుబడులు మరియు ద్రవ నిధులతో ఆర్థిక ప్రణాళిక చేస్తే, చివరికి వారు అలాంటి సంక్షోభ కాలంలో మీకు సహాయం చేస్తారు. వాటిని బాగా ఎదుర్కోవటానికి అవి మిమ్మల్ని శక్తివంతం చేయడమే కాకుండా, మార్కెట్ అవకాశాన్ని వెలువడినప్పుడు మరియు ఎప్పుడు నొక్కడానికి సహాయపడతాయి. అన్నింటికంటే, ఇది అదనపు ఆదాయ వనరుగా పనిచేస్తుంది మరియు ద్రవ్యోల్బణాన్ని అధిగమించడంలో మీకు సహాయపడుతుంది. మీ ప్రాథమిక ఆదాయ వనరు నుండి మీ ద్వితీయ ప్రణాళిక వరకు ప్రతిదానికీ ఎల్లప్పుడూ ఆకస్మిక ప్రణాళిక ఉండాలి. వీటితో పాటు, లాక్డౌన్ సమయంలో లిక్విడిటీ లేకపోవడం కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఇటువంటి పరిస్థితుల నుండి బయటపడటానికి, సంక్షోభ కాలం నుండి బయటపడటానికి ప్రజలకు ద్రవ్యత అవసరం, ఇది ప్రత్యామ్నాయ ఆదాయ వనరుల ద్వారా మాత్రమే జరుగుతుంది.



మరోవైపు మనకు స్వాతంత్ర్యం లభించి ఏడు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ కొంతమంది ప్రజలు, ప్రభుత్వాలు రెండు వేర్వేరు సంస్థలనే వలసవాదం నుంచి బయటపడలేకపోతున్న తరుణంలో ఈ విపత్తుకు ప్రభుత్వం కారణమనే అభిప్రాయపడుతు న్నారన్నదీ వాస్తవం. అయితే మహమ్మారి 130 కోట్ల మంది ప్రజలను తీవ్ర ప్రభావితం చేసింది.. దీనిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం, పౌరులు కలిసి పనిచేసారన్నది నిజం కోవిడ్ -19 ప్రారంభమైనప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. దీని కారణంగా ఏర్పడిన ఆకస్మిక భారంతో ఆరోగ్య వ్యవస్థలు కుప్పకూలిపోతు న్నాయి. వృద్ధులు, యువకులు పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు. భారత్లో ఇలాంటి పరిస్థితిని నివారించడం, ప్రాణాలను రక్షించడం లక్ష్యం. ఈ వైరస్ కంటికి కనిపించని శత్రువు..ఇది ఇంతకు ముందు ఎన్నడూ ఊహించనిది. అయితే ఇప్పుడిప్పుడే వ్యాక్సిన్ తయారీదారులు ఫలితాలను వెలువరిస్తూ, సామాన్యులకు కూడా వ్యాక్సిన్ని అందుబాటులోకి తీసుకు వస్తుంటడంలో దేశ ఆర్థిక పురోగతి ఓగాటిన పడే అస్కారం ఉందనిపిస్తోంది

**– జ్యోతి రాయ్ , డివిపి– ఈక్విటీ స్ట్రాటజిస్ట్, ఏంజెల్ బ్రోకింగ్ లిమిటెడ్**





# రొమాంటిక్, ఇంటెన్సిఫైడ్ థ్రిల్లర్‌గా
# అగ్లీ స్టోరీ



లక్కీ మీడియా, రియాజియా సంస్థ సంయుక్తంగా ప్రణవ స్వరూప్ దర్శకత్వంలో నందు, అవికా గోర్ హీరో హీరోయిన్లు వస్తున్న సినిమా అగ్లీ స్టోరీ. ఈ సినిమాకి సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ అయ్యి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా దర్శకుడు ప్రణవ స్వరూప్ మాట్లాడుతూ : లక్కీ మీడియా రియాజియా సంస్థ సంయుక్తంగా నిర్మిస్తున్న అగ్లీ స్టోరీ మూవీ తో 2024 హిట్టు కొట్టబోతున్నాము. నిర్మాతలు బెక్కెం వేణుగోపాల్ గారు, సుభాషిని గారు, కొండా లక్ష్మణ్ గారు నన్ను నా కథను నమ్మి ఈ సినిమాని నిర్మించారు. వారు నాకు ఇచ్చిన సహకారంతో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ఈ సినిమాను ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నాం. గతంలో రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ చాలా మంచి రెస్పాన్స్ రాగా ఇప్పుడు రిలీజ్ అయిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. టీజర్ క్లైమాక్స్ లో నందు చెప్పిన డైలాగ్ ఇమేజినేషన్లో ఉన్న ప్రేమ రియల్ లైఫ్ లో ఉండదు అనే డైలాగ్ కి చాలా మంచి స్పందన లభిస్తోంది. ఇలాంటి డైలాగులు యూత్ ని ఆకట్టుకునే విధంగా ఇంకా ఎన్నో ఉండబోతున్నాయి. ఈ గ్లింప్స్ ఇచ్చిన రెస్పాన్స్ తో ముందు ముందు వచ్చే టీజర్ ట్రైలర్ మరియు సినిమాని ఇంకా చాలా కొత్తగా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రిలీజ్ ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కి వెళ్తున్నాము. అతి త్వరలో టీజర్, ట్రైలర్ తో మిమ్మల్ని కలుస్తాము. ఫస్ట్ లుక్ నుంచి మమ్మల్ని ఎలా అయితే ఆదరిస్తున్నారు ఈ గ్లింప్స్ ని ఎలా అయితే ఆదరిస్తున్నారు అలాగే మమ్మల్ని ఆదరించి సినిమాని ఇంకా మంచి బిగ్గెస్ట్ హిట్ చేస్తారని ఆశిస్తున్నాము.

# డిసెంబర్ 29న
# ఉమాపతి



ప్రేమ కథలు ఎప్పుడు వచ్చినా ఆడియెన్స్ ఆదరిస్తుంటారు. ప్రస్తుతం ఉన్న తరుణంలో గ్రామీణ ప్రేమ కథలు రావడం అరుదుగా మారింది. ఇప్పుడు ఆ లోటు తీర్చేందుకు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రం రాబోతోంది. ఈ సినిమాలో అనురాగ్ హీరోగా నటించగా.. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికా గోర్ హీరోయిన్‌గా నటించింది. క్రిషి క్రియేషన్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని కే.కోటేశ్వర రావు నిర్మించగా.. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలు, టీజర్ ఇలా అన్నీ కూడా పాజిటివ్ బజ్ను సొంతం చేసుకున్నాయి. రీసెంట్గా విడుదల చేసిన ట్రైలర్ సైతం అందరినీ ఆకట్టుకుంది. ఇక తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ సభ్యులు ఈ చిత్రాన్ని వీక్షించి ప్రశంసలు కురిపించారు. పూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ అందమైన ప్రేమ కథా చిత్రమని కొనియాడారు. ఈ చిత్రానికి సెన్సార్ సభ్యులు యూ/ఏ సర్టిఫికేట్ను జారీ చేశారు. డిసెంబర్ 29న థియేటర్లోకి వచ్చేందుకు రెడీగా ఉంది. ఫిదా వంటి బ్లాక్ బస్టర్ మూవీకి పని చేసిన మ్యూజిక్ డైరెక్టర్ శక్తికాంత్ కార్తీక్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ సినిమాకు రాఘవేంద్ర కెమెరామెన్గా, గౌతమ్ రాజు, నానిలు ఎడిటర్లుగా పని చేశారు. వెంకట్ ఆరే ఆర్ట్ డిపార్ట్మెంట్ను, చంద్రబోస్, మూర్తి దేవగుప్తపు, భాస్కర భట్ల పాటల రచయితలుగా పని చేశారు. ఈ మూవీ డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రాబోతంది.

# సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా
# మిషన్ చాప్టర్ 1

2.0, పొన్నియిన్ సెల్వన్ వంటి సినిమాలను నిర్మించి అందరి మన్ననలు అందుకుని ఇప్పుడు ఇండియన్ 2, రజినీకాంత్ 170 చిత్రాలతో ఆడియెన్స్ని వావ్ అనిపించటానికి సిద్ధమవుతోన్న నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్. భారీ బడ్జెట్ సినిమాలనే కాదు, డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను కూడా పేక్షకులకు అందించటానికి లైకా సంస్థ ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఆ కోవలో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ నుంచి రాబోతున్న మరో డిఫరెంట్ మూవీ మిషన్ చాప్టర్ 1. అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్, నిమిషా సజయన్ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న ఈ చిత్రంలో అబి హాసన్, భరత్ బొపన్న, బేబి ఇయల్ ప్రధాన పాత్రల్లో మెప్పించనున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ విజయ్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రానికి ఎం. రాజశేఖర్, ఎస్.స్వాతి నిర్మాతలు. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్. కోలీవుడ్ హీరో అరుణ్ విజయ్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ భారీ బడ్జెట్ మూవీ మిషన్: చాప్టర్ 1 తాజాగా లైకా ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్నకజీ చిత్రాల సినిమాల లిస్టులో చేరింది. ఈ చిత్రానికి ఎం.రాజశేఖర్, ఎస్.స్వాతి నిర్మాతలు. చిత్రాన్ని కేవలం 70 రోజుల్లో లండన్, చెన్నై సహా పలు లొకేషన్స్లో శరవేగంగా చిత్రీక రించటం గొప్ప విషయం. 2.0లో నటించి అలరించిన ముద్దుగుమ్మ ఎమీ జాక్సన్ మిషన్ చాప్టర్ 1 చిత్రంతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె జైలర్ పాత్రలో మెప్పించబోతున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన విలక్షణ నటి నిమిషా సజయన్ ఈ మూవీలో ఓ కీలక పాత్రను పోషించారు.





# బబుల్గమ్ ట్రైలర్‌లో హిట్ కళ కనిపిస్తోంది



ట్యాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబుల్గమ్'. మానస చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీ బుకింగ్ ఈవెంట్ ని ఘనంగా నిర్వహించింది. హీరోలు అడివి శేష్, విశ్వక్ షేన్, సిద్ధు జొన్నలగడ్డ, డైరెక్టర్ నందిని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీ బుకింగ్ ఈవెంట్ లో హీరో అడివి శేష్ మాట్లాడుతూ.. ఈ వేదికపై ఉన్న చాలామందితో నా ప్రయాణం మొదలైంది. నా మొదటి హిట్.. రవికాంత్ మొదటి సినిమా. అలాగే శ్రీచరణ్ మొదటి సినిమా కూడా. ఈ సినిమా టీమ్ నా కుటుంబంలాంటిది. సుమ గారు కెరీర్ బిగినింగ్ నుంచి ఎంతో సపోర్ట్ చేశారు. రోషన్ బబుల్గమ్ తో డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. బబుల్గమ్ బ్యూటీఫుల్ మూవీ అనిపిస్తోంది. మా గురువు గారు అబ్బూరి రవిగారు ఈ సినిమాకి చిన్న గైడెన్స్ ఇచ్చారు. చాలా మంచి టీంతో కలసి సినిమా ఇది. లాంచ్ అవ్వబోతుంటే పేరెంట్స్ కళ్ళలో ఓ ఆనందం వుంటుంది. అది సుమ, రాజీవ్ గారి కళ్ళలో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని అందరూ సపోర్ట్ చేయాలి. మార్నింగ్ షో బబుల్గమ్ చూసి తర్వాత సలార్ కి వెళ్ళండి. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ. ట్రైలర్ చూడగానే ఈ సినిమా హిట్ అవుతుందనిపిచింది. రోషన్ కమర్షియల్ హీరోలా కనిపించాడు. డ్యాన్స్, డైలాగ్ డెలివరీ.. ఇలా అన్ని అంశాలు బాగున్నాయి. శ్రీచరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. నిర్మాతలు చాలా కలర్ ఫుల్ గా తీశారు. సుమ గారికి ఈ సినిమా ఎంత ప్రత్యేకమో.. నాకూ అంతే. ఎందుకంటే మా సోదరుడు ఈ సినిమాతో తెరంగేట్రం చేస్తున్నాడు.

# రా అండ్ రస్టిక్ మూవీ రాక్షస కావ్యం

కంటెంట్ బాగున్న సినిమాలు తప్పకుండా సక్సెస్ అవుతాయని ప్రూవ్ చేస్తోంది రాక్షస కావ్యం సినిమా. అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్ లో దాము రెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మించారు. నవీన్ రెడ్డి, వసుందర దేవి సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు. అక్టోబర్ 13న థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చి...మంచి రెస్పాన్స్ అందుకుంది రాక్షస కావ్యం సినిమా.రీసెంట్ గా ఆహా ఓటీటీలో డిజిటల్ ప్రీమియర్ కు వచ్చింది రాక్షస కావ్యం సినిమా. రా అండ్ రస్టిక్ మూవీగా ఓటీటీ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. ఆహా ఓటీటీలో ట్రెండింగ్ లో కొనసాగుతోంది. రాక్షస కావ్యం సినిమా కథలోని కొత్తదనం, కథనంలోని వెరైటీ, మేకింగ్ క్వాలిటీ ప్రేక్షకుల్ని ఆహాలో రిపీటెడ్‌గా చూసేలా చేస్తోంది. ఆహాలో రాక్షస కావ్యం సినిమా ట్రెండింగ్ అవడం హ్యాపీగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు మూవీ టీమ్.




# టాలీవుడ్‌లో అంచెలంచెలుగా ఎదిగిన కాకర్లకృష్ణమోహన్ - మాగంటి మురళి మోహన్




తెలుగు సినిమా రంగంలో ప్రొడక్షన్ మేనేజర్‌గా ప్రవేశించి, తరువాత నిర్మాతగా మారి కాకర్ల కృష్ణ అంచెలంచెలుగా ఎదిగాడని నటుడు మాగంటి మురళి మోహన్ చెప్పారు. 1974లో కె. సత్యం దర్శకత్వంలో సూపర్ స్టార్ కృష్ణ, అంజలీదేవి, చంద్రకళ తో కాకర్ల కృష్ణ రూపొందించిన ఇంటింటి కథ సినిమా విడుదలై 50 సంవత్సరాలు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్లో కృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు జరిగాయి. కాజా సూర్యనారాయణ, పరుచూరి గోపాల కృష్ణ, కోమటిరెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్మాత కాకర్ల కృష్ణను ఫిలిం నగర్ దైవ సన్నిధానం వేద పండితులు ఆశీర్వదించారు.

ముఖ్య అతిథిగా వచ్చిన నిర్మాత, నటుడు మాగంటి మురళి మోహన్ మాట్లాడుతూ.. కృష్ణ, నేను ఓ 1940లో జన్మించాము, ఇద్దరం సినిమా పరిశ్రమలో క్రింది స్థాయి నుంచి ఎదిగాము, రాజేంద్ర ప్రసాద్‌గారి జగపతి సంస్థలో కృష్ణ ప్రొడక్షన్ మేనేజర్‌గా విజయవంతమైన సినిమాలకు పనిచేశారు. ఆ తరువాత ఇంటింటి కథ సినిమాతో నిర్మాతగా మారారు, ఆ తరువాత ఏడంతస్తుల మీద, ఊరంతా సంక్రాంతి, రాగ దీపం, మొదలైన సినిమాలో బాగా స్వామిగా పనిచేశారని మురళీ మోహన్ చెప్పారు. హైదరాబాద్ వచ్చిన తరువాత రాజేంద్ర ప్రసాద్ గారి నేతృత్వంలో ప్రారంభమైన ఫిలిం నగర్ దైవ సన్నిధానంలో నాతో పాటు కృష్ణ కూడా కమిటీలో వుంది దేవాలయానికి సేవలందించారని చెప్పారు. రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. కృష్ణ మా అందరికీ ఆత్మీయుడు, ఆయన స్వర్ణోత్సవం జరగడం ఎంతో సముచితంగా, సంతోషంగా ఉందని అన్నారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు కానూరి దామోదర ప్రసాద్ మాట్లాడుతూ.. మా నాన్న గారు రంజిత్ కుమార్ గారు, కృష్ణగారు మంచి మిత్రులు, ఆయన స్వర్ణోత్సవం మా అందరికీ పండుగలా ఉందని చెప్పారు. కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఫిలిం నగర్ గృహ నిర్మాణ సంస్థ, ఫిలిం నగర్ దైవ సన్నిధా నంలో మాతో పాటు పని చేశారని చెప్పారు. 40 సంవత్సరాలుగా కాకర్ల కృష్ణ కృష్ణ తనకు తెలుసు నని, ఆయన ఎదుగుదలను తాను చూశానని దర్శకుడు రేలంగి నరసింహారావు చెప్పారు. కాకర్ల కృష్ణను ఆత్మీయులు ఘనంగా సత్కరించారు. ఇంతమంది ఆత్మీయల సమక్షంలో తన స్వర్ణోత్స వం జరగ డం ఎంతో సంతోషంగా ఉందని, జీవితాంతం తీపి జ్ఞాపకంగా ఉంటుందని కాకర్ల కృష్ణ చెప్పారు.

# ముఖ్య గమనిక ఫస్ట్ సింగిల్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయమవుతున్న సినిమా 'ముఖ్య గమనిక'. లావణ్య హీరోయిన్ గా నటిస్తోంది. పలు విజయవంతమైన చిత్రాలకు సినిమాటోగ్రాఫర్ గా పనిచేసిన వేణు మురళీధర్.వి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా రాజశేఖర్, సాయి కృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ ముఖ్య అతిథిగా హాజరై 'ముఖ్య గమనిక' ఫస్ట్ లిరికల్ సాంగ్ 'ఆ కన్నుల చూపుల్లోనా..' రిలీజ్ చేశారు ఈ సందర్భంగా... దర్శకుడు బాబీ మాట్లాడుతూ – "బన్నీగారిని ఎప్పుడు కలవడానికి వెళ్లినా ఇన్నోసెంట్గా ఒక అబ్బాయి వచ్చి తీసుకెళ్లి కూర్చోబెట్టడం..టీ, కాఫీల గురించి అడుగుతూ ఉండేవాడు. విరాన్ అల్లు అర్జున్ గారికి బంధువులు అవుతారని నాకు నిజంగా తెలీదు..తను ఎప్పుడూ చెప్పేవాడు కాదు. బన్నీగారి ప్రోగ్రామ్స్ చూసుకుంటూ..నేను బన్నీని ఎప్పుడు కలిసినా తనే ఉండేవాడు. చాలా సంవత్సరాల తర్వాత సడెన్ గా ఒక పోస్టర్ చూశా.. ఇందేంటి మనోడిలా ఉన్నాడే అనుకున్నా..రీసెంట్గా కలిసినప్పుడు అన్నయ్య ఇలా సినిమా తీశా..ఈవెంట్కి మీరు రావాలి అని అడిగాడు..అంత పెద్ద ఫ్యామిలీ బ్యాక్గ్రౌండ్ పెట్టుకుని వాళ్ల సహాయం తీసుకోకుండా కేవలం వారి ఆశీస్సులు మాత్రమే తీసుకుని ఇండిపెండెంట్గా ప్రయత్నిస్తున్నావంటే..ఇదే నీ సక్సెస్కి పెద్ద పిల్లర్ తమ్ముడు..ఎవరైనా నిజంగా సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వస్తున్నారంటే మనోడు అన్నట్టు నాకు నాలానే అనిపిస్తది. ఏదో ఒక విధంగా మనం పడ్డ కష్టం పదిమందికి తెలియాలి అని అనుకుంటాను అందుకే పిలవగానే వచ్చాను. ఇక్కడికి వచ్చాక తెలిసింది దర్శకుడు వేణు రాజమౌళి గారి ఎన్నో సినిమాలకి చీఫ్ అసోసియేట్ డీఓపిగా పనిచేశారని.. మీ విజన్ ఖచ్చితంగా ఆ స్థాయిలో ఉంటుందని ఆశిస్తున్నాను. సాంగ్ చూశాను. చాలా బాగుంది. అలాగే విరాన్ ని నమ్మి ఈ సినిమా ప్రొడ్యూస్ చేసిన నిర్మాతలకి కృతజ్ఞతలు..పోస్టర్ చూడగానే అడిగాను కాప్ రోల్? అని అంత హానెస్ట్ గా హెయిర్ ట్రిమ్ చేసుకుని బాడీ ట్రాన్స్ఫార్మ్ చేసుకున్నాడు. ఆల్రెడీ ఊటీలో భారీ షెడ్యూల్ కంప్లీట్ చేశాం. నాకు ఫేవరేట్ సినిమా 'గీతాంజలి' అలాంటి బ్యూటిఫుల్ లొకేషన్లో వయిలెంట్ ఫిలిం ఎపిసోడ్ ఫినిష్ చేసి వచ్చాను. నెక్స్ట్ షెడ్యూల్ కి రాజస్థాన్ వెళుతున్నాం. 2024లో వరుస అప్డేట్ లు వస్తాయి" అన్నారు.



# ఫ్యామిలీ స్టార్‌లో నేషనల్ క్రష్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ పరశురామ్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా ఫ్యామిలీ స్టార్. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈమధ్యనే రిలీజైన ఐరనే వంచాలా ఏంటి టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. గీతా గోవిందం కాంబినేషన్ లో వస్తున్న ఫ్యామిలీ స్టార్ పై ఆడియన్స్ లో పాజిటివ్ బజ్ ఉంది. అయితే ఈ సినిమా లో నేషనల్ క్రష్ రష్మిక కూడా ఉంటుందని టాక్ వచ్చింది. సినిమాలో రష్మిక కేమియో సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. ఫ్యామిలీ స్టార్ లో రష్మిక స్పెషల్ సాంగ్ చేస్తుందని వార్తలు వచ్చాయి. అయితే వీటిపై ఒక క్లారిటీ రావాల్సి ఉంది. విజయ్ ఫ్యామిలీ స్టార్ లో రష్మిక ఉన్నట్టా లేనట్టా అనే డౌట్ కొనసాగుతూనే ఉంది. విజయ్ సినిమాకు రష్మిక లకీ ఛార్మ్ అవ్వాలని చూస్తుంది. పరశురాం విజయ్ దేవరకొండ కాంబోలో వచ్చిన గీతా గోవిందం లో రష్మిక హీరోయిన్ కాబట్టి ఆ సెంటిమెంట్ తో ఫ్యామిలీ స్టార్ లో రష్మిక ను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. మరి ఈ ప్లాన్ ఎంతవరకు వర్కవుట్ అవుతుంది అన్నది చూడాలి. ఈ సినిమాలతో పాన్ ఇండియా లెవెల్ లో తనకు తిరుగు లేదనేలా చేసుకోవాలని చూస్తుంది. విజయ్ తో స్పెషల్ రిలేషన్ షిప్ పై రష్మిక ఎప్పుడు నోరు విప్పలేదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.